వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 12, మార్చి, 2023 16 పేజీలు

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




జూనియర్ సివిల్ జడ్జ్ రామచంద్ర రావు 16లో..

## వడ్డీలేని రుణాలు విడుదల చేయడంపై హర్షం



- నేరుగా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో జమ
- రెండు సంవత్సరాల నిధులు రూ. 750 కోట్లు విడుదల

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్


ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం కానుకగా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఒకటి ఆరోగ్య మహిళ, రెండవది వడ్డీ లేని రుణం. దీంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలంగా వడ్డీ లేని రుణాలు పెండింగ్‌లో ఉన్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా వడ్డీ లేని రుణాల నిమిత్తం పట్టణ, గ్రామీణ ప్రాంతాల మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ. 750 కోట్లు విడుదల చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించిన సంగతి తెలిసిందే. ముందుగా మున్సిపాలిటీలలోని స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేసి తరువాత గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాలకు ఇవ్వనున్నారు. సంఘాల సభ్యులు బ్యాంకులలో రుణాలు తీసుకుని చెల్లిస్తున్నారు. వారి సంక్షేమం దృష్ట్యా వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

2లో..



## అడవిని మాయం చేసిన రాబందులు!

- చెట్లను నరికించిన ఫారెస్టు అధికారులు
- రాత్రికి రాత్రికి ట్రాక్టర్లతో మొట్లను తొలగింపు
- సెలవుపై వెళ్లిన ఏడుకొండలు
- రేంజర్ అంగీకరించకున్నా దర్జాగా ఈ ఇద్దరి సెలవులు
- లవ్వాల సరేదార్‌కు ఇంచార్జ్ బాధ్యతలు
- 20 రోజుల్లో చెట్లను నరికించి పోడు భూమిగా మార్చిన వైనం
- మండల కేంద్రానికి సమీపానే దురాఘతం



2లో..

తాడ్వాయి, ప్రభాతవార్త : అడవిలోని చెట్లను రాత్రికి రాత్రే అడ్డంగా నరికి అడవిని మాయం చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండల కేంద్రానికి దగ్గరలోనే ప్రధాన రహదారి పక్కనే రాబందులు ఏకమై అడవిని నిర్దాక్షణంగా మిషన్‌లతో నరికివేసిన దారుణమైన సంఘటన అటవీశాఖలో వెలుగు చూసింది. అటవీశాఖలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు అడవిని నరికి అమ్ముకుంటూ రాబందులుగా మారారు.

## ప్రమాదకర స్థితిలో గుండ్ల వాగు ప్రాజెక్ట్ తూములు



16లో..

గోవిందరావుపేట ప్రభాతవార్త: గోవిందరావుపేట మండలంలోని గుండ్లవాగు ప్రాజెక్టు తూములు అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. తూముల ప్రాంతంలో లాక్‌ల పైభాగంలో వేసిన ఐరన్ షీట్ రేకులు తుప్పు పట్టి కూలిపోయే దశలో ఉన్నాయి. అక్కడకు వెళ్లి తూములను పరిశీలించేందుకు వెళ్లిన ప్రజలు, అధికారులు కూడా జంకుతున్నారు. ఎక్కడ కూలిపోతుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ చూస్తూ వెళ్ళిపోతున్నారు.

## పలిగిపోతున్న సిసి రోడ్లు



8లో..

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపితే వాహనం స్వాధీనం : సీపీ



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన 1904 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్ తెలిపారు.

# అడవిని మాయం చేసిన రాబందులు...!!

(మొదటి పేజీ తరువాయి..)

గత ఏడాది బీరెల్లి వెళ్ళే రోడ్డుకే ఇలాంటి సంఘటన మరొకటి జరిగింది. 20 ఎకరాలు అడవిలోని చెట్లను నరికి స్థానికులే భూకబ్జా చేశారు. కానీ కామారం వెళ్ళే రోడ్డుకు మూలమలుపు వద్ద కుడి వైపున వెలుగులోకి రాగానే ఇద్దరు అటవీ శాఖ ఉద్యోగులు సెక్షన్ అధికారి, బీట్ అధికారి కలిసి వెలుగులోకి రాకుండా మాయ చేశారనే ఆరోపణలు వచ్చాయి. భూ కబ్జా దారుల వద్ద చేతికి అందినంత దండుకున్నారనే విమర్శలు ఉన్నాయి.

### రాత్రికి రాత్రే అడవిలో చెట్ల మాయం

రాత్రికి రాత్రే అడవిలోని చెట్లను నరికించి మాయం చేపించి మొట్లు ట్రాక్టర్లతో పనులు చేయించినట్లు తెలిసింది. ఫారెస్టు అధికారుల పాపపు చేతిలే చెట్లను నరికించారనే ఆరోపణలు వస్తున్నాయి. లోక రక్షకుడని హనుమాన్ నామకరణంతో అడవులనే భక్షించగట్టే. ఇతనికి మరొకరు తోడైనారు. నేనెంత తక్కువ కాదని ఏడుకొండలు అనే ఉద్యోగి తోడు దొంగలుగా అవతారమెత్తారు. 20 రోజులుగా ఈ తతంగం నడుస్తుందంటే మండల కేంద్రంలోని పెద్ద అధికారి అయిన రేంజర్‌కు తెలియకుండా ఉంటుందా .. అనేది ప్రశ్నార్ధకం కాలేదు. తెర వెనుక పాత్రను పోషిస్తున్నారా ..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గడిచిన 15 రోజుల క్రితం సెక్షన్ బీట్ అధికారులు ఇద్దరు ఒకసారి సెలవుపై వెళ్ళడంపై పలు అనుమానాలు దారితీస్తుంది. ప్రతి రోజు విధులకు వెళ్ళే బీట్ సెక్షన్ అధికారులు ఒకరోజు సెలవు అడిగితేనే రేంజర్ ఒప్పుకోలేదని తెలిసింది. అలాంటిది ఒకే బీట్‌లో ఇద్దరు అధికారులు 10 రోజుల పాటు సెలవుపై వెళ్ళడం ఆశ్చర్యమేస్తుంది. ఆ ఇద్దరికి కూడా ఒకే సారి సెలవు ఇవ్వడం ఇందులో ఏదో తతంగం ఉందని ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. అయినా ఇద్దరికి సెలవు ఒకేసారి ఇచ్చారు .. ఎందుకోసం .. ఈ విషయం ఎఫ్‌డీవోకు, జిల్లా పెద్దాయన అయిన డీఎఫ్‌వోకు తెలుసునా ..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మేధావులు పర్యావరణ వేత్తలు, రాజకీయ నాయకులు ఈ తతంగం అడవి శాఖకు కుదిపేస్తుంది.

### కోరలు చాచిన భూ కబ్జా దారులు

అడవిలోని చెట్లను నరికి పోడు సాగుకోసం భూ కబ్జాదారులు కోరలు చాచి చూస్తున్నారు. ఎప్పుడు అదునుగా ఉంటుందో .. అనే సమయం కోసం ఎదురుచూస్తున్నారు. కొంత జామాయిలు వేయడం మరికొంతలో మిర్చి సాగు కోసం భూ కబ్జాదారులు సమయాన్ని భట్టి కాలానికి అనుగుణంగా ఈ భూమిని సొంతం చేసుకోవాలని చూస్తున్నారు. అడిగినంతగా అడవి శాఖ అధికారులు చేతులు తడిపినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదేమి కొత్త కాదు .. కదా .. బీరెల్లి పరిధిలోని కామారం చుట్టుపక్కల అడవిలో ఇలాంటివి పరిపాటిగా జరుగుతుంటాయనేది సర్వసాధారణమైపోయింది. అడవి శాఖ అధికారుల్లోను ... ఇటు రాజకీయ నాయకుల్లోను .. అంతా తెలిసే జరుగుతుందని, ఏజెన్సీలోని పలు గ్రామాలలోని ప్రజలు అనుకుంటున్నారు.

# వడ్డీ లేని రుణాల విడుదలపై హర్షం

(మొదటి పేజీ తరువాయి..)

ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేటి ఆధునిక యుగంలో పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారు. పలు రంగాల్లో పురుషుల కంటే ముందు వరుసలోనే ఉన్నారు. పాలకులు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన తరువాత రాజకీయ, ఉద్యోగ, ఉపాధి, విద్య తదితర రంగాలలో తమదైన ముద్ర వేసుకుని రాణిస్తున్నారు. ప్రభుత్వాలు కూడా మహిళా సంక్షేమం, అభివృద్ధికి పలు పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తుండడంతో మహిళలు ఉపయోగించుకుని అభివృద్ధి చెందుతున్నారు. ఎక్కడైతే స్త్రీలను గౌరవిస్తారో అక్కడ దేవతలు పూజలందుకుంటారు. భారత సంస్కృతిలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. మహిళా సాధికారత సాధించేందుకు మహిళల సమగ్ర వికాసానికి వారిని సంఘటిత శక్తిగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసింది. మహిళలను పొదుపు వైపు మళ్లించడం ద్వారా వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం, అదే విధంగా ఆర్థిక క్రమశిక్షణ కల్పించడానికే ఈ సంఘాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం. సమాజ సమస్యలపై అవగాహన పెంపొందించడం వాటి పరిష్కారంలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయడం. ఈ సంఘాలపై నిత్య పర్యవేక్షణ ఉంటుంది. మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలతో ఎంతో మంది ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకున్నారు. అందుకే ప్రభుత్వం మహిళా సమాఖ్యలను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి రుణాలను మంజూరు చేస్తూ ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నారు. సంఘాల పనితీరును బట్టి ఏ, బి, సి, డి గ్రేడ్‌లను కూడా కేటాయిస్తారు. రుణాలు మంజూరు చేసి తిరిగి సకాలంలో చెల్లించేలా చర్యలు కూడా తీసుకుంటారు. ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం కానుకగా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఒకటి ఆరోగ్య మహిళ, రెండవది వడ్డీ లేని రుణం. దీంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలంగా వడ్డీ లేని రుణాలు పెండింగ్‌లో ఉన్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా వడ్డీ లేని రుణాల నిమిత్తం పట్టణ, గ్రామీణ ప్రాంతాల మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ. 750 కోట్లు విడుదల చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించిన సంగతి తెలిసిందే. ముందుగా మున్సిపాలిటీలలోని స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేసి తరువాత గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాలకు ఇవ్వనున్నారు. సంఘాల సభ్యులు బ్యాంకులలో రుణాలు తీసుకుని చెల్లిస్తున్నారు. వారి సంక్షేమం దృష్ట్యా వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఏ సంఘం అయితే రుణం తీసుకుని కిస్తీలు సకాలంలో వడ్డీతో సహా చెల్లిస్తేనే వడ్డీ లేని రుణం వర్తిస్తుంది.

# ప్రతిపక్ష కార్పొరేటర్లంటే అంత చిన్న చూపా ?

**- స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం**

**- ప్రతిపక్షాల డివిజన్‌లో ప్రజల ఓట్లు అడగరా !**

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**



ఖమ్మం ప్రభాతవార్త:

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్‌మెంట ఫండ్ క్రింద 50 కోట్ల రూపాయలను విడుదల చేసిందని అన్నారు. ఆ ఫండ్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల అభివృద్ధికి ఉపయోగించాల్సి ఉందని, అందుకు అనుగుణంగా ఆయా డివిజన్ కార్పొరేటర్ల కు అందజేయాల్సి ఉంది. కాంగ్రెస్ కార్పొరేటర్ల డివిజన్లకు, ఇండిపెండెంట్ కార్పొరేటర్ల డివిజన్లకు నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. అభివృద్ధి అంటే అధికార పార్టీ కార్పొరేటర్ల డివిజన్లు మాత్రమే కాదని, అన్ని డివిజన్లు అభివృద్ధి చెందినప్పుడే అసలైన అభివృద్ధి అని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రభుత్వం ఎంత మొత్తం కేటాయించిన దాన్ని అన్ని డివిజన్లకు సమానంగా పంచాలనే విజ్ఞత లేదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులపై చిన్నచూపు చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అభివృద్ధి అనేది పార్టీలకతీతంగా ఉండాలే తప్ప డివిజన్ కార్పొరేటర్లు, అధికార పార్టీ వారా కాదా అని చూడకూడదనే సోయి మంత్రికి లేదా అని విమర్శించారు. ఇప్పుడు నిధులు కేటాయించకుండా రేపు ఆ డివిజన్‌లో ఓట్లు ఏ మొఖం పెట్టుకుని అడుగుతారో మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిధుల మంజూరులో ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే మున్సిపాలిటీ కార్పొరేషన్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం 27వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర మాట్లాడుతూ. మంత్రి ఖమ్మం నియోజకవర్గానికి ఎమ్మెల్యేనా లేకపోతే అధికార పార్టీ డివిజన్లకే ఎమ్మెల్యేనా ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఎద్దేవా చేశారు. మేము కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డ వారిమేనని, ఏ పాపం చేశామని ప్రతిపక్షాల డివిజన్లకు ప్రభుత్వ నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. మా డివిజన్ ప్రజల ఆగ్రహానికి గురికాకముందే ప్రతిపక్షాల డివిజన్లకు వెంటనే నిధులు కేటాయించాలని లేదంటే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్ దుద్దూకూరి వెంకటేశ్వర్‌రావు, జిల్లా మైనార్టీ నాయకులు హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రంను ప్రారంభించిన ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం, మార్చి 11 (ప్రభాతవార్త):



స్థానిక బైపాస్‌రోడ్ ప్రాంతంలో తారకరామ ఆటోనగర్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాల కృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ వారిని ఈ సందర్భంగా అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రామారావు, సొసైటీ అధ్యక్షులు మహంకాళి మల్లిఖార్జునన, ఫోర్ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేసగాని రవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న, ఆయా సంఘాల నాయకులు మట్టా భీమయ్య గంగవరపు శ్రీనివాస్, పాషా, లక్ష్మణరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న ఉచిత నేత్ర వైద్య శిబిరం




భద్రాచలం ప్రభాతవార్త:

ఈనెల 13న సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భద్రాచలం పట్టణంలో పాత ఎల్ఐసీ ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శరత్ మ్యాక్సీవిజన్ ఐ ఆసుపత్రి వరంగల్ వైద్యులచే ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిసున్నట్లు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రం ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు, కోల్ మైన్ పెన్షనర్స్, హెల్త్ కార్డు కలిగిన వారందరూ అర్హులని, పరీక్షలు అనంతరం శుక్లాలు కలిగిన వారిని ఆసుపత్రి వారి వాహనంలో వరంగల్ తీసుకువెళ్ళి ఆపరేషన్ చేసి తిరిగి భద్రాచలం కార్యాలయం వద్ద దింపుతారని వీరికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించి ఉచితంగా మందులు కూడా ఇస్తారని తెలిపారు. ఈ కేంద్రంకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డును తప్పనిసరిగా తీసుకు రావాల్సి ఉంటుందని సూచించారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్‌వీ ప్రసాద్, కోశాదికారి డి.కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు వై.మంగయ్య, నాళం నాగేశ్వరరావు, సుబ్బయ్య చౌదరి, శివప్రసాద్, కృష్ణరావు, బద్రినాథ్, మాదిరెడ్డి, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణులు ఆధ్వర్యంలో బండి దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 11, ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను నిరసనగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నియోజకవర్గం కేంద్రంలో ఖమ్మం బీఆర్ఎస్ నగర పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఖమ్మం నగరం ఇల్లందు క్రాస్ రోడ్ సర్కిల్ నందు పెద్ద ఎత్తున ఆందోళన శనివారం నిర్వహించారు. తొలుత రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయం నుండి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఇల్లందు సర్కిల్ నందు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసనలో మేయర్ పునుకొల్లు నీరజ, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యాఖ్యాలకు చోటు లేదు. ఈ కేసులకు భయపడమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్లు రావూరి కరుణ, అలియా, సరస్వతి, విజయనిర్మల, తోట ఉమరాణి, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయమంటే సేవ చేయడం... నేను అదే చేస్తున్నాను

**- నెల రోజుల్లో పీహెచ్‌సీని 24 గంటలు వైద్యశాలగా మారుస్తాను**

**- 26న జరిగే మెగా హెల్త్ క్యాంపును జయప్రదం చేయండి**



**సుజాతనగర్, మార్చి 11 - ప్రభాతవార్త:** రాజకీయమంటే ప్రజలకు సేవ చేయడం అని నేను ఇప్పుడు కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నానని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. సుజాతనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల 26వ తేదీన సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్పోరేట్ ఆస్పత్రులు అయినటువంటి కిమ్స్, స్టార్, కేర్ ఆస్పత్రుల వారిచే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు 12 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 5 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. హెల్త్ క్యాంపులో ఉచిత కన్సల్టేషన్‌తో పాటుగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడంతో పాటుగా శస్త్ర చికితనసలు అవసరమైన వారికి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిసానతమని అన్నారు. సుజాతనగర్ పీహెచ్‌సీలో 30 పడకల ఆస్పత్రిగా మార్చడంతో పాటు 24 గంటలు వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ప్రజలు కోరగా నెల రోఉల్లో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నామన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగేందుకు ఉత్సాహంగా ఉండి సరైన అవకాశాలు అందని యువత కోసం ఏప్రిల్ 8,9 తేదీల్లో ప్రముఖ వక్త గంప నాగేశ్వరరావుచే యంగ్ ఇండియా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ఆదేశిస్తే ప్రజలు దీవిస్తే కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్తు కోసం జీఎస్ఆర్ ట్రస్టు పనిచేస్తుందని అన్నారు. అనంతరం గ్రౌండ్‌ను పరిశీలించి హెల్త్ క్యాంపునకు అవసరమైన ఏర్పాట్లు, వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆయన వెంట చింతలపూడి రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ బోడా హరినాయక్, ట్రస్టు మేనేజర్లు అంజిబాబు, ప్రభాకర్, జోగారావు, ఉజ్జీవరావు, వర్మ, వినోద్‌లు పాల్గొన్నారు.

## డిస్పెన్సరీల్లో మెడికల్ ఎక్యూప్‌మెంట్ కొత్తగా ఏర్పాటు చేయించాలి

**కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్, జేవీఆర్‌వోసీ డిస్పెన్సరీల్లో మెడికల్ ఎక్యూప్‌మెంట్ కొత్తవి ప్రొవైడ్ చేయించాలని ఏరియా జీఎం జక్కం రమేష్ కోరారు. శనివారం సీఎంవో డాక్టర్ బి.వెంకటేశ్వరరావును కలిసి మాట్లాడారు. ప్రతీ రోజు 50 వేల టన్ను బొగ్గు రవాణా జరుగుతుందని, అందువల్ల ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు పడవద్దని అన్నారు. సీఎంవో సానుకూలంగా స్పందించి త్వరలోనే కావాల్సిన మెడికల్ పరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎస్‌వో రమణారెడ్డి పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**జూలూరుపాడు, మార్చి 11 - ప్రభాతవార్త:**



మండలంలోని మాచినేనిపేట తండాలో శనివారం జరిగిన వివాహ వేడుకలో వైరా ఎమ్మెల్యే లావుడ్యారాములు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులు లహరిక, చందూలాల్‌ను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లకావత్ గిరిబాబు, ఆంగోత్ హరియా తదితరులు పాల్గొన్నారు.

# పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



**కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపించగానే కొతనత కొత్త పథకాలను ప్రారంభించడం, ఎన్నికలు అయిపోగానే నిధులు మంజూరు చేయకపోవడం తెలంగాణ రాష్ట్రంలో సర్వసాధారణమైందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బహుజన్ శనివారం కార్యక్రమంలో భాగంగా ఆయన పట్టణంలోని వెంకటేశ్వర హిల్స్ కాలనీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2018 ఎన్నికలకు ముందు నానా హంగామా చేసి కొత్త, కొత్త పథకాలు ప్రకటించి నిధులు మంజూరు చేయలేదని గుర్తు చేశారు. నిరుద్యోగ బృతి, పోడు భూములకు అన్ని ఇలా ఎన్నో మాయమాటలు, అసంబద్ధ వాగ్దానాలు ఇచ్చారని ఆరోపించారు. మళ్లీ ఇప్పుడు ఆరోగ్య మహిళా పథకం అంటూ కొత్త నాటకానికి తెరలేపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు వేదింపులపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ కోలా మల్లికా, మునరీ రాణి, మాలోత్ భానుమతి, ఎదునూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇఫ్టూ జిల్లా ఏడవ మహాసభను జయప్రద్రం చేయండి

**చంద్రుగొండ, మార్చి 11 - ప్రభాతవార్త:**



ఈ నెల 12వ తేదీన పాల్వంచలో జరిగే ఇఫ్టూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ చంద్రుగొండ మండల కేంద్రంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఇఫ్టూ జిల్లా కోశాదికారి ఏదులాపురం గోపాలరావు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఉమర్‌లు మాట్లాడుతూ... ఈ వమాసేభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందని, జిల్లాలోని వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇఫ్టూ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు టి. శ్రీనివాస్, ఆర్.జనార్ధన్, ఎన్డీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అవునూరి మధులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు ఇనుముల పిచ్చయ్య, రెడ్డిపోగు రవి, నారపోగు రాంబాబు, రాందాస్ రాజు, నూతలపాటి భాస్కర్, అన్వర్ హుస్సేన్, నరసింహారావు, రామారావులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 11 - ప్రభాతవార్త:**



ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని జరిపారు. మహిళలకు కుర్చీలాట, కబడ్డీ తదితర ఆటలను నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. అనంతరం గ్రామస్తులందరూ కలిసి ఎంపీటీసీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో కనకదుర్గ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ, ఏఎన్‌ఎం శాంతిప్రియ, గ్రామదీపిక జంగం విజయ, ధనలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ లీడర్ మారబోయిన పద్మ, టీచర్లు పుష్ప, అంజలి, చిన్నాదేవి, విజయలక్ష్మీ, పద్మ, ఆయాలు మణి, పద్మ, మల్లమ్మ, రాంబాయి, ఆశాలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట

**- టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు**

**సుజాతనగర్, మార్చి 11 - ప్రభాతవార్త:** సుజాతనగర్ మండలంలోని మాల బంజర పంచాయతీ పరిధిలోని నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోశ్చరణలతో ఘనంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తాను పాల్గొనడం తన అదృష్టమన్నారు. కన్నుల పండువగా నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ట, కార్యక్రమాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది ప్రజలు తరలివచ్చి కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు.




# ఆయిటుపడ్డ నుండి రైతులకు రూపాయి బిల్ల ఏది..?

-రైతుల వద్ద డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు..!

-కాటారం కూడలిలో భారీగా రైతుల ధర్నా, రాస్తారోకో

-జిల్లా కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కారించాలని వేడుకోలు..



కాటారం, మార్చి 11, ప్రభాతవార్త

ఆయిటుపడ్డ కాడి నుండి పెటుట్టబడులు పెట్టి దుక్కిదున్ని వ్యవసాయం సాగుచేస్తే ఇంతకాలంగా మాకు వద్ద డబ్బులు రాలేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని దామెరకుంట పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని అన్నారు. ఈమేరకు శనివారం సాయంత్రం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆగ్రామ పంచాయతీకి చెందిన రైతులు ధర్నా, రాస్తారోకో చేసిన నిరసించారు. బ్యాంకులల్లో పద్దాయంటే గంపెడాశతో బ్యాంకుల వద్ద ఎదురుచూసినా కానీ రూపాయి బిల్ల జమకాలేనద్నారు. రేవత్తయి మాపోత్తయ్ అని ఇప్పటికీ మూడు వారాలుగా గడుపుతున్నారని, దీంతో అన్ని రకాలుగా రైతులం తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని వారు ఆవేదన వెలిబుచ్చారు. వ్యవసాయం చేయలేక మాపొలాలు ఈటుబోతున్నాయని ఎవరికి చెప్పుకోవాలని అన్నారు. కూలీలకు డబ్బులు ఇచ్చే పరిస్థితి కూడా లేదని పంటపొలాలకు పొట్టదశకు చేరి కరాబ్ అవుతున్నాయన్నారు. దీంతో విసిగి వేజారి ఏంచేయాలో పాలుపోక నిరసన గళం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. ఎవ్వరికీ కూడా మారైతుల సమస్యల పట్ల విన్నవించినా గానీ పట్టించుకోకపోవడంతో రోడెక్కాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. అప్పుసొప్పులు తెచ్చి పంట పెట్టుబడుల కోసం చేస్తే నెలలు గడుస్తున్నా కానీ పంట డబ్బులు జమ కాకపోవడంతో అనేక ఇబ్బందుల పాలు అవుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈధర్నాలో పంట డబ్బులు రాని వారు సుమారు 55మంది పాల్గొనడం విశేషం.

## కనుకునూర్‌లో వాలీబాల్ పోటీలు ప్రారంభం

మహాముత్తారం, మార్చి 11, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని కనుకునూర్‌లో ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకుడు కీ.శే. ఏనుక శ్రీనివాస్ జ్ఞాపకార్థం చంద్రుపట్ల అనసూయమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సహకారంతో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వాలీబాల్ టోర్నీని ప్రారంభించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, పిఈటీ ఆలం నగేష్, స్థానిక నాయకులు పొడెం దామోదర్, చాట్ల అంజిబాబు, నాగార్జున, సందీప్, బొచ్చు రమేష్, రేగా మధూకర్, శ్రీనివాస్, సందీప్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో ఆర్టీసీ బస్సు సర్వీసు పున:ప్రారంభం

-హర్షం వ్యక్తం చేస్తున్న అందుకుతండా గ్రామస్థులు

చిట్యాల, మార్చి 11, ప్రభాతవార్త



మండలంలోని అందుకుతండా గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చొరవతో శనివారం పున:ప్రారంభమైంది. దీంతో సర్పంచ్ సిద్దాంతి భాస్కర్‌తో పాటు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి గత పది రోజులుగా ఆర్టీసీ బస్ సర్వీస్ సేవలు ఉన్నఫలంగా నిలిపివేశారు. దీంతో వెంచరామి, అందుకుతండా, చైన్‌పాక, నైన్‌పాక గ్రామస్థులు ప్రయివేటు వాహనాలను ఆశ్రయించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయాన్ని సర్పంచ్ సిద్దంకి భాస్కర్ ఎమ్మెల్యే గండ్ర దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే డిపిఓ మేనేజర్‌తో మాట్లాడి ప్రత్యేక చొరవ కనబరిచారు. ఎమ్మెల్యే గండ్ర ఆదేశాల మేరకు పరకాల డిపో మేనేజర్ శనివారం బస్ సర్వీసును పునరుద్ధరించారు. ఆర్టీసీ బస్ సర్వీస్ ప్రారంభం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయాలి...!

-కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు కిషన్ నాయక్

కాటారం, మార్చి 11, ప్రభాతవార్త

లిక్కర్ స్కాంలో విచారణ ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు అజ్మీర కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని వారి స్వగ్రామం గంట్లకుంటలో ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయాలని నిరసించారు. తెలిసీ తెలియక అమాయకులపై అక్రమ గుడుంబా కేసులను మోపి వారి జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. కానీ సిఎం తనయ, ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాంలో విచారణ ఎదుర్కోంటుండం తెలంగాణ సమాజానికి మాయని మచ్చగా వారు పేర్కొన్నారు. కావున వెంటనే వారిని అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. వారితో పాటు లాలు నాయక్, బానోత్ రాజు. బాలు, జగపతి, రాజు, లాలు, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## పంచాయతీ ట్రాక్టర్ ప్రయివేటు వ్యక్తులకు

చిట్యాల, మార్చి 11, ప్రభాతవార్త



మండలంలోని నవాబుపేట గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వడంపై గ్రామానికి చెందిన బొమ్మ సతీష్‌పై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్‌ను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడం ఏంటని ప్రశ్నించారు. జిల్లా, మండల అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈవిషయంపై పంచాయతీ కార్యదర్శి సుచరితను వివరణ కోరగా రెండవ శనివారం సెలవు దినం కావడంతో తాను గ్రామ పంచాయతీలో అందుబాటులో లేనని, గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్‌ను తాను ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వలేదని వివరణ ఇచ్చారు.

## కొమరారాం, బోడును మండలాలుగా ప్రకటించాలి

ఇల్లెందు రూరల్, మార్చి 11 - ప్రభాతవార్త:




కొమరారం, బోడును మండలాలుగా ప్రకటించాలని బొట్టుపెట్టి మహిళలు ఆహ్వానించారు. ఇల్లెందు రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, మహిళలు ఇంటింటా తిరుగుతూ బొట్టు పెట్టారు. 12వ తేదీన కొమరారం నుంచి ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని, ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతాలైనటువంటి బోడు కొమరారం ప్రాంతాలు నివసిస్తున్నటువంటి జనాభా ప్రాతిపదికన చూఉసిన ఎకునకవగానే ఉన్నటువంటి ప్రాంతాలు సుధూర ప్రాంతాల నుంచి ఇల్లెందుకు రావడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. వైద్యం, విద్య, వ్యవసాయ సంబంధించినటువంటి సమాచారం సరిగ్గా అందనటువంటి గిరిజన ప్రాంతాలు బోడు కొమరాన్ని వెంటనే మండలంగా ప్రకటించాలని ఎన్డీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ మోతిలాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## బండి సంజయ్ ఖబడ్దార్... నోరు అదుపులో పెట్టుకో

- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ

కొత్తగూడెం టౌన్, మార్చి 11 - ప్రభాతవార్త:

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఖబడ్దార్... నీ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు అంటూ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఫైర్ అయ్యారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. మహిళా దినోత్సవం రోజున ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు అందజేయడం మహిళలను అవమానించడమేనని అన్నారు. ఒక పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని, బీజేపీ పార్టీకి మహిళలపై ఉన్న గౌరవం ఏంటో అర్థమైందన్నారు. ఎక్కువగా దేశంలో బీజేపీ పాలిత ప్రాంతాల్లోనే మహిళలపై దాడులు జరుగుతున్నాయని నీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. వెంటనే నీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, గవర్నర్ కూడా ఒక మహిళగా స్పందించి చర్యలు తీసుకోవాలని, మహిళలను అవమానిసూనత కించపరుస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వెంటనే బండి సంజయ్‌ను అరెస్టు చేయాలని కోరారు.

## బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎడవల్లి

కొత్తగూడెం టౌన్, మార్చి 11 - ప్రభాతవార్త:

బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పెద్దతండాలో జరిగిన ఈ పూజల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట సకినాల వెంకటేశ్వరరావు, కొండ వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, రాం నాయక్, దుబ్లో, రూప్లా, రాంకోటి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున తల్లి మృతదేహానికి



## నివాళులర్పించిన రజాక్

కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:

పీవీకే 5 హెడ్ ఓవర్‌మెన్‌గా పనిచేస్తున్న నాగరాజు తల్లి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ ఏరియా

# బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి: చీఫ్‌విప్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ శాసన సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవితని ఉద్దేశించి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వాఖ్యలను వెక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాజీపేట జంక్షన్ వద్ద ధర్నా, దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ఈ రోజుల్లో రౌడీలు, గుండాలు కూడా ఇటువంటి బాషా వాడడం సిగ్గుచేటు అని అన్నారు. కవితపై చేసిన వాఖ్యలకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన



తెలియజేయడం జరుగుతుంది. బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే దర్యాప్తు సంస్థలను చెప్పు చేతల్లో, బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవితకి చట్టాలపై గౌరవం ఉందని, అందుకే విచారణకు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.




## మహిళా రైతులకు ఘన సన్మానం

రాయపర్తి, మార్చి 11, ప్రభాతవార్త



మండలంలోని బాలాజీతండా పరిధిలోని బిల్‌నాయక్‌తండాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం శివశక్తి గోశాల ఆధ్వర్యంలో పది రోజుల ఆదర్శ మహిళ రైతులను తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెంట్ దుర్గం రోజా, తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వరరావు, గ్రామ సర్పంచ్ భాను, కౌశల్య, హనుమ, గోశాల ప్రతినిధులు మంజా, భాస్కర్ రైతులు పాల్గొన్నారు.

## వధూవరులకు మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం

రాయపర్తి, మార్చి 11, ప్రభాతవార్త



మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ మండల శ్రీలత- శ్రీనివాస్‌గౌడ్‌ల కుమారుడు రాజశేఖర్‌గౌడ్- సౌమ్య వివాహం శనివారం పాలకుర్తి మాంగళ్య గార్డెన్స్‌లో జరుగగా వివాహ వేడుకలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ కుక్కల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ కుంభకోణాలకు రాజకీయ నాయకులు పాల్పడటం దుర్మార్గం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



నిత్యం ప్రజాసేవే లక్ష్యంగా ప్రజల కొరకు ప్రజలచే ఎన్నుకోబడిన రాజకీయ నాయకులు ప్రజా సంక్షేమానికి విరుద్ధంగా లిక్కర్ కుంభకోణాలకు పాల్పడటం సిగ్గుచేటని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు అన్నారు. మద్యం వ్యాపారం చేసే నాయకుల పేర్లు బయట పెట్టగలరా వివిధ రాజకీయ పార్టీలలో మద్యం వ్యాపారం చేస్తున్న రాజకీయ నాయకుల పేర్లను ఆయా పార్టీలు బయటపెట్టాలన్నారు. లిక్కర్ వ్యాపారము రియల్ ఎస్టేట్ వ్యాపారము భూదందాలు కబ్జాలు సెటిల్మెంట్లకు పాల్పడటం ద్వారా పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించి రాజకీయ పార్టీలలో చేరి ప్రజలకు డబ్బులు, మద్యము పంచి ప్రలోభాలకు గురి చేసి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా పదవులు పొందుతున్నారని అభిప్రాయపడ్డారు. అక్రమ వ్యాపారులు, మద్యం వ్యాపారాలు చేస్తున్న వారి పేర్లను బయటపెట్టె ధైర్యము రాజకీయ పార్టీలకు ఉందా అని ప్రశ్నించారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ ఇలాంటి వ్యాపారులు చేసే వారికే పార్టీలు ఎన్నికలలో నిలబెడుతున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రజా చైతన్యం ద్వారానే రాజకీయాల ప్రక్షాళన మంచి ప్రభుత్వాలు ఏర్పడుతాయని అభిప్రాయపడ్డారు.

## బాధిత సర్పంచ్‌ను పరామర్శించిన రావుపద్మ

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

బీఆర్ఎస్ నాయకులు వేధిస్తున్నారు అని ఆరోపించిన ధర్మసాగర్ మండలం, జానకీపురం సర్పంచ్ కుర్సపల్లి నవ్యని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ఆధ్వర్యంలో బిజెపి బృందం కలిసి పరామర్శించారు. తనకి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బృందంలో మాజీ మంత్రి డా.గుండె విజయరామారావు, మండల అధ్యక్షులు గాంకిడి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ మోర్చ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి చిలుక విజయరావు, జిల్లా బిజెపి నేతలు, బొజ్జపల్లి సుభాష్, అంజిరెడ్డి, యుగేందర్‌రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమానికి సంరక్షణకు పెద్దపీట వేస్తున్న సీఎం కేసీఆర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మడికొండలోని రాజరాజేశ్వరి గార్డెన్స్‌లో కాజీపేట, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన మహిళ ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ రంగాలలో పని చేస్తున్న మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా ప్రజాప్రతినిధులను, అన్ని శాఖల మహిళా అధికారులను సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే సమాజం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఏ సమాజంలో అయితే స్త్రీలు గౌరవించబడతారో ఆ సమాజం నారికంగా అభివృద్ధి చెందినట్లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షురాలు లలితాయాదవ్, కార్పొరేటర్లు, మహిళా ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల మహిళా అధికారులు, సిబ్బంది, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ వాసులకు నెరవేరుతున్న కళ

### -ములకపాడు టూ కొత్తపల్లి బీటీ నిర్మాణ పనులు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

గత రెండు దశాబ్దాలుగా ఏజెన్సీ వాసులు ఎదురుచూస్తున్న ములకపాడు టూ కొత్తపల్లి (ఎల్.ఎల్) రోడ్డు నిర్మాణ పనులు గత కొన్ని రోజుల క్రితం ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. కాగా శనివారం ములకపాడు నుండి బీటీ నిర్మాణ పనులను సంబంధిత ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ అధికారులు ప్రారంభించారు. ములకపాడు నుండి కొత్తపల్లి వరకు సుమారు 20 కిలో మీటర్ల మేర రూ.20 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. గత రెండు దశాబ్దాలుగా రహదారి శిథిలావస్థకు



చేరుకోవడంతో దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాలకు చెందిన ప్రజలు మండల కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆ ఏజెన్సీ వాసుల ఆందోళన, ప్రజాప్రతినిధుల నిరసన, పత్రికా కథనాలు వెరసి కేంద్ర ప్రభుత్వాలు రోడ్డు నిర్మాణ పనులను నిధులు మంజూరు చేశాయి. రోడ్డు పనులు ప్రారంభం అవ్వడంతో ఆ ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సింగిల్‌రోడ్డుగా ఉన్న ఆ రహదారి డబుల్ రోడ్డుగా నిర్మిస్తుండడంతో రవాణా సౌకర్యం సులభతరం అవుతుంది. మండలంలోని అతిపెద్ద రహదారి అయిన ములకపాడు టూ కొత్తపల్లి రహదారి నిర్మాణం పూర్తి అయితే ఏజెన్సీలోని అనేక గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతుంది. అలాగే సమీప ఛత్తీస్‌ఘడ్ ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుంది. అలాగే మండలంలోని పర్యాటకుల యాత్రికులకు కూడా సులభతరం అవుతుంది.

# దళిత బిడ్డలకు కన్నతల్లి కాంగ్రెస్ పార్టీ

## - దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



నర్సంపేట, మార్చి 11, ప్రభాతవార్త

హరిజన, గిరిజన బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని ఆకాంక్షించేది కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ అన్ని నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో శనివారం నాడు మహబూబాబాద్ రోడ్డులో ఉన్న ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాల వారు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో దొంతి మాధవరెడ్డి గారి సమక్షంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఒర్సు తిరుపతి అధ్యక్షతన చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చరిత్ర మొత్తం తిరిగేసిన చేసిన భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా బ్రతకడానికి కనీస వసతులు కూడా లేని గ్రామాలకు పట్టణాలకు దూరంగా వెళ్లివేయబడి ఉన్న దళజత కుటుంబాలను సమాజంలో కలిపి వారు కూడా అందరిలాగే జీవించే స్వేచ్ఛ హక్కు ఉందని గుర్తించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నెన్నో సంక్షేమ పథకాలతో పాటు రిజర్వేషన్లు కూడా అమలు వర్తించదని నిలువ నీడలేని దళిత కుటుంబాలకు ఈ రోజు పక్కా ఇండ్లను ఇవ్వడంతో పాటు మొన్నటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఇందిరమ్మ ఇండ్లు రైతాంగ ప్రజలకు బీడు బంజారా భూములను చదువుకునే యువతి యువకులకు రిజర్వేషన్లతో ఉన్నత పాఠశాలలో కళాశాలలో చదివే సౌకర్యం కల్పించి ఫీజురియంబర్స్మెంట్ ఇవ్వడం మెరుగైన ఆరోగ్యాన్ని అందించడం నిరుద్యోగ హరిజన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ వలనే సాధ్యం కావడం జరిగిందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కనీస సౌకర్యాలు కూడా ఇవ్వకుండా ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత గిరిజన బలహీణ మైనారీ ప్రజలను మోసం చేస్తూ అరచేతిలో స్వర్గం చూపిస్తుందని మాధవరెడ్డి ధ్వజమెత్తారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని అన్న కేసీఆర్ ఆనాటి నుంచే నేటి డబల్ బెడ్రూమ్ ఇండ్లు మూడు ఎకరాల భూమి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఇంకా ఎన్నెన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి కనీసం దళితులు ఏవిధంగా బ్రతుకుతున్నారో అని చూడలేని స్థితిలో ఈ దుర్మార్గమైన బీఆర్ఎస్ ప్రభుత్వం అందని ఎస్సీ కాలనీలల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోవడం మీ యొక్క దుర్భర జీవితాలు కనిపిస్తుందని రోడ్డు సైడ్ కాలవలు పక్క ఇండ్లు కరెంటు సౌకర్యం తాగునీటి సదుపాయం కల్పించలేని స్థితిలో స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని దళితుల ఏకమై రానున్న రోజులల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి పాటుపడాలని రానున్న మన కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ దళిత కాలనీన్ని నియోజజకవర్గంలోనే ఎక్కడలేని విధంగా అభివృద్ధి చేసి చూపుతానని దొంతి మాధవరెడ్డి హామి అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య, మాజీ ఎంపిటిపిసి కాట ప్రభాకర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, ఓబీసీ పట్టణ అధ్యక్షులు పోతారబోయిన చంద్రమౌళి, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ములుకల మనీష్, ఒర్సు సాంబయ్య, ఒర్సు శ్రీనివాస్, నాడెం నగేష్, పొన్నం నర్సింహారెడ్డి, మోతె సంపత్‌రెడ్డి, పిన్నింటి కిరణ్‌కుమార్‌రెడ్డి, పంబి వంశీకృష్ణ, చిప్ప నాగ, గొర్రె నవీన్, మహమ్మద్ బాబా, దండెం రతన్‌కుమార్, జన్ను మురళీ, చెన్నబోయిన సాయి, శ్రావణ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ బృతిని వెంటనే విడుదల చేయాలి



నెక్కొండ, మార్చి 11, ప్రభాతవార్త

నిరుద్యోగ బృతి 3016లను వెంటనే విడుల చేయాలని యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం నీళ్లు, నిధులు, నియామకాల పేరిట ఏర్పడ్డ తెలంగాణలో రాష్ట్రంలో ఇప్పటికీ ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు జరగడం చాలా బాధాకరం. తెలంగాణ రాష్ట్ర ప్రజలను అమలు కాని హామీలతో మోసం చేస్తూ గద్దెనెక్కిన కేసీఆర్ ఉద్యోగాలు ప్రకటించకపోవడం తన కుటుంబంలో మాత్రం నాలుగు ఉద్యోగాలు ఇచ్చుకోవడం సాగ్గు చేటన్నారు. ఇప్పటికైనా ఖాళీగా ఉన్న 2.50 వేల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించి అర్హులైన కుటుంబాలను ఆదుకోకపోవడంతో పాటు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు నిరుద్యోగ భృతి 3016 చెల్లించక పోవడం అబద్దాలతో నిరుద్యోగ యువను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వెంటనే 3016 రూపాయల నిరుద్యోగ బృతి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దళిత బందు పేరుతో యువతను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న విషయాన్ని గమనించాలని కోరారు.

# అంతర్జాతీయ మహిళా పోరాట స్ఫూర్తిని స్వీకరిద్దాం



నర్సంపేట, మార్చి 11, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా పోరాట దినం స్పూర్తిని కొనసాగించాలని స్త్రీ సంఘటన పత్రిక ఏడిటర్ ఎం. లక్ష్మి అన్నారు. శనివారం ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ స్త్రీ సంఘటన వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేటలోని వాసవి కళ్యాణ మండపంలో ఈర్ల పద్మ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో లక్ష్మి హాజరై మాట్లాడుతూ 8గంటల పనిదినం కోసం, సురక్షితమైన పని పరిస్థితుల కోసం వేతనాల పెంపుదల కోసం ఓజిటు హక్కు కోసం, సమాన పనికి సమాన వేతనం కోసం 150 ఏళ్లకు పూర్తమే అధికార, తదితర దేశాల్లోని మహిళా కార్మికులు పోరాటాలు సాగించారు. గడ్డ కట్టిన చలిలో, మంచులో అనేక రకాల అవరోధాలను, ఆటుపోట్లను పాలకుల నిర్బంధాన్ని ఎదుర్కొంటూ సాగించిన పోరాటల ఫలితంగా కొన్ని హక్కుల్ని సాధించుకున్నారు. ఈ క్రమంలో 1910లో కోపెన్ హాగన్లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు మహిళల కాన్ఫరెన్స్ జర్మనీకి చెందిన కమ్యూనిస్టు నాయకురాలు క్లారా జెట్‌కిన్ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని ప్రతిపాదించారు. నాటి నుండి నేటి వరకు అంతర్జాతీయ పోరాట దినం మార్చి 8 శ్రామిక మహిళల సంఘటిత పోరాటాలకు, హక్కుల సాధనకు సంకేతంగా నిలుస్తుందన్నారు.

# నర్సంపేట వార్త

## పేద ప్రజలపై కేంద్రం పెనుభారం

చెన్నారావుపేట, మార్చి 11, ప్రభాతవార్త



గ్యాస్ సబ్సిడీ తగ్గించడమే కాక రేట్లు పెంచి కేంద్రం ప్రజలపై భారం మోపుతుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. ఈ మేరకు మండలంలోని లింగగిరి గ్రామంలో పేదలు వేసిన గుడిసె స్థలాల వద్ద శనివారం వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేవలం కార్పొరేట్ శక్తులకే కేంద్రం కొమ్ముకాస్తుందని అన్నారు. దీనిపై ప్రజలు చైతన్యవంతం అవ్వాలన్నారు. ఉపాధి కూలీలకు పనిదినాలు పెంచాలన్నారు. అలాగే కార్మిక చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. అలాగే గుడిసెవాసుల న్యాయపరమైన పోరాటానికి తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, మొగులోజు శారద తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థికి సన్మానం



చెన్నారావుపేట, మార్చి 11, ప్రభాతవార్త

పోటీ పరీక్షల్లో సత్తా చాటిన స్థానిక సిద్దార్థ గురుకుల హైస్కూల్ విద్యార్థిని శనివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల టిఎస్‌వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ టాలెంట్ అంట్ ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న విద్యార్థి జశ్వంత్ ఉత్తమ ప్రతిభతో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. ఈ మేరకు విద్యార్థిని గురుకులంలో షీల్డు అందించిన అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగదీశ్వర్, దామెర గణేష్, బొజ్జ విజయ్, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన దొంతి



నెక్కొండ, మార్చి 11, ప్రభాతవార్త

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ఎన్ఎస్ యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్- అనిత వివాహానికి హాజరై నూతన వదూవరులను ఏఐసీసీ సభ్యులు నర్సంపేట, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీపీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, పత్తిపాక సర్పంచ్ లావుడియా సరిత తిరుమల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ములుగు పీఆర్టీయు నాయకులు

ములుగు, మార్చి 11, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ములుగు పీఆర్టీయుటిఎస్ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డి. రవీందర్ యాదవ్‌ను కలిసి అధ్యాపకులందరినీ మొదటి ప్రాధాన్యత ఓటు వేయించాల్సిందిగా కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ డా. ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, యూనివర్సిటీ అట్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ మల్లేశం కూడా కలిసి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించి వారికి నమూనా బ్యాలెట్ ఇచ్చారు. ఈ ప్రచారంలో మండల తిరుపతి రెడ్డి, పలీత శ్రీహరి, ఈదునూరి రవీందర్ రెడ్డి, సంకబద్రి నారాయణ, ఎస్వీఆర్ రాజు, భాను ప్రసాద్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు



# ప్రతిపక్ష కార్పొరేటర్లంటే అంత చిన్న చూపా ?

**- స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం**

**- ప్రతిపక్షాల డివిజన్‌లో ప్రజల ఓట్లు అడగరా !**

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**



ఖమ్మం (ప్రభాతవార్త): ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్‌మెంట ఫండ్ క్రింద 50 కోట్ల రూపాయలను విడుదల చేసిందని అన్నారు. ఆ ఫండ్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ల అభివృద్ధికి ఉపయోగించాల్సి, అందుకు అనుగుణంగా ఆయా డివిజన్ కార్పొరేటర్ల కు అందజేయాల్సి ఉంది. కాంగ్రెస్ కార్పొరేటర్ల డివిజన్లకు, ఇండిపెండెంట్ కార్పొరేటర్ల డివిజన్లకు నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. అభివృద్ధి అంటే అధికార పార్టీ కార్పొరేటర్ల డివిజన్లు మాత్రమే కాదని, అన్ని డివిజన్లు అభివృద్ధి చెందినప్పుడే అసలైన అభివృద్ధి అని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రభుత్వం ఎంత మొత్తం కేటాయించిన దాన్ని అన్ని డివిజన్లకు సమానంగా పంచాలనే విజ్ఞత లేదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్దంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులపై చిన్నచూపు చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అభివృద్ధి అనేది పార్టీలకతీతంగా ఉండాలే తప్ప డివిజన్ కార్పొరేటర్లు, అధికార పార్టీ వారా కాదా అని చూడకూడదనే సోయి మంత్రికి లేదా అని విమర్శించారు. ఇప్పుడు నిధులు కేటాయించకుండా రేపు ఆ డివిజన్‌లో ఓట్లు ఏ మొఖం పెట్టుకుని అడుగుతారో మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిధుల మంజూరులో ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే మున్సిపాలిటీ కార్పొరేషన్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం 27వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర మాట్లాడుతూ. మంత్రి ఖమ్మం నియోజకవర్గానికి ఎమ్మెల్యేనా లేకపోతే అధికార పార్టీ డివిజన్లకే ఎమ్మెల్యేనా ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఎద్దేవా చేశారు. మేము కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డ వారిమేనని, ఏ పాపం చేశామని ప్రతిపక్షాల డివిజన్లకు ప్రభుత్వ నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. మా డివిజన్ ప్రజల ఆగ్రహానికి గురికాకముందే ప్రతిపక్షాల డివిజన్లకు వెంటనే నిధులు కేటాయించాలని లేదంటే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్‌రావు, జిల్లా మైనార్టీ నాయకులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనే ధ్యేయం

**- మార్చి 14న ఖమ్మం ధర్నాచౌక్‌లో రిలే నిరాహార దీక్ష**

**- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాల్, గౌరవ సలహాదారులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు**




ఖమ్మం, మార్చి 11 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆర్యవైశ్యులకు 2018 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచ్చిన హామీ మేరకు తక్షణమే ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుల వనమా వేణుగోపాల్, గౌరవ సలహాదారు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం ఈనెల 14న ఖమ్మం ధర్నాచౌక్‌లో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర జనాభాలో 35 లక్షల మంది ఆర్యవైశ్యులు ఉన్నారని, వారిలో అనేక మంది పేదలు, మధ్యతరగతి వారు ఆర్థిక ఇబ్బందులతో మగ్గుతున్నారని అన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధి కోసం తాము మూలస్తంభంగా ఉన్నామని, వారికి ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారు తెలిపారు. ఆర్యవైశ్యుల ఆశయ సాధనకోసం ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడబోమని అన్నారు. ముఖ్యమంత్రి ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటలకు కట్టుబడి వెయ్యికోట్ల నిధుతో పూర్తి చట్టబద్ధత కల్పించి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దైవాన్ని నమ్మేవారని, ఇచ్చిన మాటకు కట్టుబడే తత్వం కలిగిన సీఎం ఆర్యవైశ్యులకు పది జిల్లాల్లో కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని రిలే నిరాహారదీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుమ్మడివెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాశెట్టి వరప్రసాద్, కార్య నిర్వాహక అధ్యక్షుఉ వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, సభ్యులు కొంకిమళ్ళ మృత్యుంజయరావు, వెంపటి జగదీష్ అవోపా కృష్ణమూర్తి, విస్సమూరి సుబ్బారావు, బూర్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త


## ములుగు జిల్లాలో టెక్ వేవ్ కంపెనీ ఔదార్యం

**రూ.1 లక్ష 85 వేల డెస్క్ బెంచీలు వితరణ**



వెంకటాపూర్, మార్చి 11, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని అడవిరంగాపురం గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాలకు టెక్ వేవ్ కంపెనీ అధినేత గుమ్మడపు దామోదర్ రావు-వనజ ల సహకారంతో టెక్ వేవ్ బృందం రూ.1 లక్ష 85 వేలు విలువ చేసే 40 డెస్క్ బెంచీలు, క్రీడా సామాగ్రి అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా టెక్ వేవ్ కంపెనీ యాజమాన్యానికి, బృందానికి సర్పంచ్ మేకల మహేందర్ తెలిపారు. కంపెనీ ప్రతినిధుల బృందం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు ఇంకా ఏ సాయమైనా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు కూడా ఉద్యోగ కల్పన కై మా వంతు కృషి చేస్తామని ప్రకటించారు. టెవ్ వేవ్ కంపెనీ అతి త్వరలో వరంగల్ కు కూడా సేవలు విస్తరించబోతుందని వారు తెలిపారు. పాఠశాల విద్యార్థులతో సరదాగా కాసేపు ముచ్చటించి వారితో ఆడుతూ కాలక్షేపం చేస్తూ వారి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారు రేణుక, ముఖ్య అతిథిగా సర్పంచ్ మేకల మహేందర్, టెక్ వేవ్ బృందం బొల్నేని విష్ణు వర్ధన్, శ్రీకొండ రవికుమార్, క్రోవి అంజనీ కుమార్, ఖాదరి, ఉపేందర్, సంపత్, ఉపాధ్యాయులు ఆదిమూల వెంకటేశ్, తీగల శ్రీధర్ రెడ్డి, అంతటి వెంకటేశ్వర్లు, పోతు రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ప్రముఖులు



వెంకటాపూర్, మార్చి 11, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ప్రముఖ ఇంజన్ మెకానిక్ కొండపర్తి రమేష్ సుజాత దంపతుల కుమారుడు కొండపర్తి అఖిల్ వివాహం కేశవాపూర్ గ్రామంలోని వల్లూరి రాజేందర్-ఉషారాణిల కుమార్తె కళ్యాణితో వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. లక్ష్మీదేవిపేట గ్రామంలో శుక్రవారం రిసెప్షన్ కన్నుల పండుగగా జరిగింది. మండలంలోని ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జలగం మోహన్ రావు, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రం, టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రగిరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పగిలిపోతున్న సిసి రహదారులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
నాణ్యత లోపాలతో నిర్మించిన సిసి రహదారులు పక్కున పగిలిపోతున్నాయి. గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి పంచాయతీ గ్రామంలో ఇటీవల వర్షాలంలో నిర్మించిన సిసి రహదారులు పగుళ్లకు దారితీసాయి. సంబంధిత గుత్తేదారు నాణ్యత లోపాలతో నిర్మించడం వల్లే పగుళ్లు వచ్చాయని ఆ వీధి కుటుంబాల ప్రజలు తెలుపుతున్నారు. ప్రస్తుతం వస్తున్న సిసి రహదారుల కూడా వాగులో దొరికే ఇసుకతో తక్కువ ధర సిమెంట్‌తో నిర్మిస్తున్నారని వారు తెలుపుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. గతంలో పోసిన రహదారుల పరిస్థితి ఇలా ఉందని, ప్రస్తుతం అదే గుత్తేదారు మళ్లీ ఎన్ఆర్ఈజీఎస్‌లో భాగంగా మళ్లీ సీసీ రహదారులను పోస్తున్నారని, దీనిని బట్టి పనులు ఎలా కొనసాగుతున్నాయో అర్థమైపోతుందని ప్రజలు అంటున్నారు. సంబంధిత అధికరులు, గుత్తేదారు ఒకరినొకరు పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవడం వల్లే గతంలో నాణ్యత లోపాలతో నిర్మించిన సదరు కాంట్రాక్టర్‌కి మళ్లి సిసి రహదారులను నిర్మించే అవకాశం కల్పించారంటే దానిలో మర్మం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై సదరు శాఖ అధికారిని వివరణ కొరగా గత ఆగస్టులో నిర్మించిన సీసీ రహదారుల పరిశీలన అనంతరం కొంత బిల్లు నిలిపివేసినట్లు తెలుపుతున్నారు. గతంలో పనులు సక్రమంగా చేయని వ్యక్తికి మళ్లీ పనులు ఎలా అప్పగించారు అనగా గ్రామపంచాయతీ వీడిని ఉండడం వల్ల ఇవ్వడం జరిగిందన్నారు. సదరు రహదారి నిర్మాణాలు చేస్తున్న వ్యక్తి గ్రామానికి చెందిన స్థానికుడు అయినందున ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యతతో నిర్మించి గ్రామస్తుల మన్ననను పొందాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**సొంత ఊరిలో మంచి రహదారి నిర్మించాలి: రూపవత్ లక్ష్మి గ్రామస్తురాలు**

సీసీ రహదారులు నిర్మిస్తున్న వ్యక్తి సొంత ఊరు వాడే అయినందున నాణ్యతతో నిర్మించి ఎక్కువ కాలం మన్నికతో ఉండే విధంగా చూడాలని కోరుకుంటున్నాం అని, ప్రజల సొమ్ముతో నిర్మించిన రహదారులు పక్కున పగిలిపోతుంటే చూడలేక పోతున్నాం అని, అంతేకాక ఊరి మనిషే కాబట్టి గట్టిగా ప్రశ్నించలేకపోతున్నాం అని, అధికారులు జోక్యం చేసుకుని రహదారులను నాణ్యతతో నిర్మించేలా చర్యలు చేపట్టాలి.



# పత్తికి ధర లేక రైతుల ఇండ్లల్లో నిల్వ

## నిల్వ ఉన్న పత్తితో చర్మ సంబంద వ్యాదులతో బాదపడుతున్న రైతులు



**నడికూడ,ప్రభాతవార్త:**
గ్రామాల్లో ప్రస్తుతం ఎక్కడ చూసినా రైతులు చర్మ సంబంద వ్యాదులతో,దురదలతో బాదపడుతున్నారు.రైతుల ఇండ్లల్లో నిల్వ ఉన్న పత్తితోనే ఈ పరిస్తితి ఉందని పలువురు తెలుపుతున్నారు.రైతుల పండించిన పత్తికి సరైన ధర లేకపోవడంతో రైతులు ఇండ్లలోనే నిల్వ ఉంచుకుంటున్నారు.నిరుడు ఒక క్వింటాలుకు 15 వేల వరకు ధర ఉండగా ఈ సారి కూడా ధర పెరుగుతుందనే ఆశతో ఏరిన పత్తిని అమ్ముకోకుండా ధర కోసం ఎదురుచూస్తున్నారు.ఈ ఏడాది గరిష్టంగా 9500 ఉండి క్రమంగా తగ్గుతూ వచ్చి 7 వేల ధర నుండి 8 వేల మధ్యలో అటు ఇటుగా మారుతుంది.రైతులు ఆశించిన ధర లేక తక్కువ ధరతో అమ్ముకుంటే పెట్టిన పెట్టుబడి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధర కోసం ఎదురుచూస్తూ ఏరిన పత్తిని ఇండ్లల్లో నిల్వ ఉన్నట్లయితే పత్తి రంగు మారదం,అగ్ని ప్రమాదం లాంటివి జరిగే అవకాశం ఉంది.అంతే కాకుండా ఇపుడు పత్తి వలన రైతుల ఇంట్లో నివసించే వారికి చర్మ సంబంద వ్యాదులు,దురద,చర్మంపై దుద్దుర్లు వ్యాపిస్తున్నాయి.రోజురోజుకు ఈ పరిస్తితి ఎక్కువగా అవుతుంది కాని తగ్గడం లేదని పలువురు తెలుపుతున్నారు.పత్తిని అమ్ముదామంటే మార్కెట్లో ధర లేక ఇంట్లో ఉంటే చర్మ వ్యాదులతో రైతులు బాధపడుతున్నారు.

# గోవిందాద్రి గోశాలలో ప్రత్యేక గో పూజలు

## వరయోగుల శ్రీనివాసస్వామి, లక్ష్మణస్వామి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
చరిత్రకు నిలయమై వరంగల్ నడిబొడ్డున శ్రీ శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవ మూర్తులను ఆలయము నందు గోవిందాద్రి గోశాల వద్ద హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు బి.రామకృష్ణ, టి.ఉమామేశ్వరరావు వారి ఆధ్వర్యంలో వెయ్యవ రోజు గోమాత సేవ కార్యక్రమాలను నిర్వహించి వారి ఆధ్వర్యంలో శనివారం గోశాల వద్ద పెద్ద ఎత్తున గోపూజలు నిర్వహించి గో బ్రాహ్మణ సేవా కార్యక్రమాలను నిర్వహించి బ్రహ్మణోత్తములను 30 మంది బ్రహ్మణోత్తములను శేష వస్త్రములు, శాలువాలతో దక్షిణ తాబులాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి గోవింద గోశాల వ్యవస్థాపకులు లక్ష్మణస్వామి, గోవిందస్వామి, దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అర్ట్స్ ఫౌండేషన్ వారిని సన్మానించి వారికి మంగళ శాసనాలు, తీర్థ ప్రసాదములతో పాటు శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. గోమాత సేవయే గోవిందుని సేవగా భావించి నగరం నందు గల వివిధ దాతల ఎంతో సేవ చేయుచున్న హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ బి.రామకృష్ణ, టి.ఉమామహేశ్వరరావులను ఆలయ అర్చకులు జగన్నాథం వెంకటేశ్వర్లు, కిరణ్‌స్వామి, వరయోగుల శ్రీధరస్వామి, వేణుమాదవ్‌స్వామి, మురళీకృష్ణస్వామి, కృష్ణమూర్తి స్వామి, విద్యాసాగర్‌స్వామి, చింతల సంతోష్‌స్వామి, జగన్నాథ రామస్వామి, వీరికి శుభాశీస్సులతో పాటు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు విచ్చేసి గోమాతలను దర్శించుకొని ప్రసాదములను స్వీకరించారు.



# తెలుగు ఉగాధి క్యాలండర్ ఆవిష్కరణ



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 11:**
మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో త్రైత సిద్ధాంత తెలుగు ఉగాధి క్యాలండర్ (త్రైత శక..45)లను ఎల్కతుర్తి పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సబ్ ఇన్స్‌పెక్టర్ పరమేశ్‌లు ఆవిష్కరించినట్లు ఆధ్యాత్మిక వేత్త నిరంజన్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రభోధ సమితి ఇంధూ జ్ఞానవేధిక మండల కమిటీ అధ్యక్షులు సదా నిరంజన్, సిద్ధాంతి రాణి, శివ నారాయణ్ సింగ్, రేవతి, సుమన్, కళ్యాణి, వెంకట్, కల్పన, లింగమూర్తి, కావ్య, లక్ష్మి, కీర్తన, సాకేత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులా..?

**పట్టణ ప్రగతిలో ఎన్ని సమస్యలు పరిష్కరించారో వాటిపై శ్వేతపత్రం విడుదల చేయాలి... కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద బడుగు బలహీణ వర్గాల ప్రజలకు మేలు... ఆరవ డివిజన్ పాదయాత్రలో నాయిని**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా, పట్టణ ప్రగతిలో ఎన్ని సమస్యలు పరిష్కరించారో వాటిపై శ్వేతపత్రం విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద బడుగు, బలహీణ వర్గాల ప్రజలకు మేలు జరిగిందని హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 6వ డివిజన్‌లోని లక్ష్మీ ఫంక్షన్ హాల్- లష్కర్ బజారు వద్ద కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్ర కుమ్మరివాడ, మార్కెట్ సెంటర్- వెంకటేశ్వర మెడికల్ షాప్, పద్మశాలివాడ, గణేష్‌నగర్- బొక్కల గడ్డ, ఈద్గా మీదుగా సాగి సిక్కువాడ- కిషన్ పుర వద్ద ముగిసింది. ఈ సందర్భంగా కొద్ది సేపు ములుగు ఎమ్మెల్యే సీతక్క ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల చార్ట్ షీటును, రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల రూపంలో చేరవేయడం జరిగింది. కాలనీల్లో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు సార్లు, ఎమ్మెల్యేగా వినయ్ భాస్కర్‌కి అవకాశం ఇచ్చారు. మీ డివిజన్‌లో ఏం అభివృద్ధి జరిగిందో మీకు తెలుసు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత వాడ వాడ తిరుగుతూ సమస్యలపై వినతిపత్రం అందించి కుప్పలు తెప్పలుగా ఇచ్చారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం పెట్టి గతంలో మీ దగ్గర తీసుకున్న సమస్యల వినతిపత్రాలు ఎంతవరకు పరిష్కరించారో ఎన్ని సమస్యలను పరిష్కరించారో చెప్పమనండని వాటిపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఇక్కడి ఎమ్మెల్యేకు ముందు చూపు లేదని, కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితం అయ్యారు. వీరు మాటలకే కానీ చేతలకు కాదని, ప్రజా సంక్షేమం కోసం ఏమి చేయడం లేదన్నారు. వీళ్లకు ఫర్ సెంటజీల మీద ఉన్న ఇంట్రస్ట్ అభివృద్ధిపై లేదన్నారు. ఖాళీ జాగా కనపడితే కబ్జా చేయడంలో ఉన్న శ్రద్ధ బాగుగోలను పట్టించుకోవడంలో ఈ ఎమ్మెల్యేకి లేదన్నారు. అభివృద్ధిపై నిలదీస్తే వారి భయబ్రాంతులకు చేసి వారిపై దాడులు చేయిస్తున్న ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కాంట్రాక్టర్ టెంటర్ వేయాలంటే అధికారులకు ప్రజాప్రతినిధులకు ముడుపులు ముట్టచెప్పాలిందే అన్నారు. చిన్న చిన్న కాంట్రాక్టర్ ముడుపులు చెల్లించలేక పనులు జరగక అభివృద్ధి కుంటుబడుతుంది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అగర్దేవి శివాజీ, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, బాబాబాయి, కార్పొరేటర్ తోటి వెంకటేశ్వర్లు, వి.లక్ష్మిప్రసాద్, ఎదులాపురం లక్ష్మణ్, నల్లా సత్యనారాయణ, ఎదులాపురం సతీష్, గూడురు వెంకట సతీష్, బొమ్మతి రాకేష్, బొమ్మతి చంద్రపాల్, మహమ్మద్ ఖాదిర్, అమర్, రెడ్డి రంజిత్, ఏ.రమేష్, అవినాష్, రవి శంకర్, కొటేశ్వర్, రమేష్, నందు, తాజ్ ఖురిషి, వరుణ్, గ్రేటర్ వరంగల్ మైనార్టీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్ నసీం జహన్, జిల్లా ఎపిసీ అధ్యక్షుడు డాక్టర్ పులి అనిల్‌కుమార్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, సీనియర్ నాయకులు తౌటం రవీందర్, మహమ్మద్, అంకూష్, ఖాజ మొయినొద్దీన్ అహ్మద్, ఇప్ప శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

## పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరం 24వ డివిజన్లోని ప్రాచీన ప్రసిద్ధిగాంచిన వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ నెల 16వ తేది నుండి 20వ తేది వరకు శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహోత్సవాల ఆహ్వాన పత్రికను స్థానిక కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శిరీష్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపనేని నరేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోట నవీన్, ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ ముఖ్య నాయకులు, శివరాజ్, కిరణ్‌కుమార్; సోను మధన్, ఆలయ అర్చకులు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వాహనాలకు నంబర్ ప్లేట్ మస్ట్ అండ్ షుడ్

## నంబర్ ప్లేట్ లేకుంటా పట్టుపడితే కఠిన చర్యలు

## మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు

## రోడ్డు రవాణశాఖ చట్టం అమలుకై ప్రత్యేక చర్యలు

## వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త మార్చి 11:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ శాఖ చట్టం అమలుకోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్ అన్నారు. వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పులో వాహనాల తనిఖీలు ప్రత్యేక డ్రైవ నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని అవగాహన సదస్సులు ఎన్ని ఏర్పాటు చేసినా ప్రజల్లో చైతన్యం అనుకున్నంతగా మార్పు రావడం లేదని అన్నారు. ఇప్పటికీ వాహనాలు నడిపే క్రమంలో ట్రాఫిక్ నియమాలు పాటించడం లేదని ట్రిపుల్ డ్రైవింగ్ మైనర్ డ్రైవింగ్‌లు వాహనాలకు సరైన పత్రాలు లేకుండా నంబర్ ప్లేట్ లేకుండా పట్టు బడుతున్నారిని అన్నారు.

**నంబర్‌ప్లేట్ ఉండాలి:**

వాహనాలకు నంబర్ ప్లేట్ రోడ్డు రవాణ శాఖ సూచనల మేరకు తప్పని సరిగా ఉండాలని లేకుంటే చట్టపరమైన కేసులు నమోదు చేయాల్సి వస్తుందని అన్నారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపి క్రమంలో అనుకోకుండా ప్రమాధాలు జరిగితే గుర్తించడం కష్టతరమని ప్రమాధాల భారిన పడినప్పుడు ఆ ప్లేస్‌లో మనం ఉంటే ఎలా ఉంటుందో ఆలోచించాలని అన్నారు. ఈ మధ్యకాలంలో చాలా వరకు వాహనాలకు నంబర్ ప్లేట్‌లు ఉండడం లేదని నంబర్ ప్లేట్‌కు మాస్క్ తగిలించడం, నంబర్ ప్లేట్‌ను కనబడకుండా వంచడం లాంటివి చేస్తున్నారని అలా చేసి పట్టుబడిన వారిపై ఛీటింగ్ కేసులు నమోదు చేసినట్లు గుర్తు చేశారు.

**ట్రాఫిక్ నియమాలు పాటించాలి:**

వృత్తిలో భాగంగా జీవనోపాదికి వచ్చిపోయే క్రమంలో రోడ్డు సేఫ్టీ నియమాలు తప్పకుండా పాటించాలని సీట్ బెల్ట్, హెల్మెట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ సరైనధ్రువ పత్రాలు ఉండేలా చూసుకోవాలని అప్పుడే మనతో పాటు మనకుటుంబం ఇతర కుటుంబాలు సంతోషంగా ఉంటాయని అన్నారు. తల్లిద్రండులు ఎలాంటి పరిస్థితుల్లో తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని ఒక వేళ అలా పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు అవుతాయని ఇప్పటికే నంబర్ ప్లేట్ లేని వాహనాలపై, మైనర్‌లు నడిపి పట్టుబడిన క్రమంలో వందల్లో కేసులు అయ్యాయని పిల్లల జీవితాలతో ఆడుకునే ప్రయత్నం చేయకూడదని అన్నారు. ట్రాఫిక్ నియమాలు అమలు కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సంయుక్తంగా కృషి చేస్తేనే పూర్తి స్థాయిలో అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.




# పోలీసులను ఆశ్రయించిన వికలాంగుడు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 11:** మండల కేంద్రంలోని ధామెర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సోలంకి రాజేశ్వర్ రావు కుమారులు శ్యామ్, శ్రావణ్‌లు ఒకే కుటుంబీకులు వీరు 38గుంటల భూమిని అమ్మినప్పటికీ వారి కుమారులైన వీరు భూమిని అమ్మలేదని మూడు సంవత్సరాల క్రితం డబ్బులు ఇచ్చిన వ్యక్తులు తీసుకున్న వ్యక్తులు భూమి విషయంలో వివాద స్పదంగా మారడంతో ఏం చేయాలో పాలు పోక గబ్బెట ప్రకాష్, కన్నెబోయిన రమేష్, బండారి శ్రీనివాస్, గుర్రపు శివ ప్రసాద్ అనే వ్యక్తులు ఎకరా ధర ఇరవై ఒక్క లక్ష రూపాయలతో కొనుగోలు చెయ్యగా ఇప్పటికీ మాకు రిజిస్ట్రేషన్ చెయ్యక తిరిగి డబ్బులు ఇవ్వడం లేదని ఆవేదన చెందుతూ వికలాంగుడైన నాకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. మూడు సంవత్సరాల నుండి 18లక్షలు తీసుకుని ఇప్పటికీ భూమి అప్పజెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. అమ్మిన వ్యక్తులను వివరణ కోరగా వాస్తవంగా భూమి విషయంలో అమ్మడం జరిగిందని భూమి వివాద స్పదంగా మారిందని పరిస్థితులు అనుకూలించాక డబ్బులు తిరిగి ఇస్తామని ప్రకాశ్‌కి కూడా చెప్పామని అన్నారు. డబ్బులు తీసుకున్న విషయం గుర్తు చేస్తూ వారం రోజుల్లో తిరిగి చెల్లిస్తామని వారి కుమారులు సోలంకి శ్యామ్, శ్రావణ్‌లు ఈ సందర్భంగా తెలిపారు.

# ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 11:** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్‌లో గల ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామిని వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఆరూరి రమేశ్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లక్ష్మన్ యాదవ్ ఆలయ ప్రధాన పూజారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, యూత్ అధ్యక్షుడు వల్లా శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు పిట్టల కుమారస్వామి, వీసం సురేందర్ రెడ్డి, ఆరెపల్లి శ్రవణ్, మేకల రాజేందర్, బోడ యుగెంధర్, చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, తోట నాగరాజు, చకిలం రాజేశ్వరరావు, శీలం పృధ్వీ రాజ్, తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో బండి సంజయ్ ధిష్టిబొమ్మ ధగ్ధం



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 11:** మండల కేంద్రంలోని చౌరస్తాలో తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ధిష్టి బొమ్మను ఎల్కతుర్తి మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ధహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాక్యలు చేసిన బండి సంజయ్ మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొల్లె మహెందర్, తంగెడ మహెందర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కడారి రాజు, విధ్యార్థి విభాగం హుస్నాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు వినయ్ గౌడ్, జాగ్రుతి మండల నాయకులు విక్రమ్ గౌడ్, ఒడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, కుడితాడి రాజు, జడ్సన్, సాతూరి శంకర్, నూర సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత ఎనర్జీని ప్రోత్సహించాలి

## ప్రొఫెసర్ ఠాగూర్ రతన్ సింగ్

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 11:** పర్యావరణ హక్కుల దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉమ్మడి వరంగల్ జిల్లాల కళాశాల క్లబ్‌ల




కోఆర్డినేటర్ కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం పర్యావరణ హక్కుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వినియోగ దారుల సమాఖ్య ఉపాధ్యాక్షుడు ప్రొఫెసర్ ఠాగూర్ రతన్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ ఐక్య రాజ్య సమితి ఈ సంవత్సరం ప్రపంచ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్ అనే అంశాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. సాంప్రదాయాతర ఇంధనాన్ని ముఖ్యంగా సోలార్ విండ్ హైడ్రోప్రోవర్, న్యూక్లియర్ ఎనర్జీల వినియోగం పెరగాలని థర్మల్ ఫవర్‌ను సాధ్యమైనంత తక్కువగా వాడాలని అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత పర్యావరణ వేత్త వల్లంబట్ల నాగేశ్వర్ మాట్లాడుతూ వాతావరణ రక్షణ కోసం ప్రకృతి వైపరీత్యాలను అరికట్టడం కోసం సాంప్రదాయాతర ఇంధనాన్ని వాడాలని అన్నారు. అనంతరం వినియోగదారుల హక్కులపై క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్‌పై రతన్ సింగ్ రచించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విజయరావు, చేరాలు, సర్వేశం, వాలంటీర్లు వేద వ్యాస్, చరణ్, సమీర్, భాస్కర్ పాల్గొన్నారు.

# ఐఎంఏ ఉమెన్ డాక్టర్స్ వింగ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉమెన్ డాక్టర్స్ వింగ్(ఐఎంఏ డబ్ల్యూడీడబ్ల్యూ ఆధ్వర్యంలో శనివారం వరంగల్‌లోని ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుకు సాగాలని ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా ఎదగవల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రిజ్వానా షమీం, మసూద్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉమెన్ డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ డా. సంధ్యారాణి,



ఐఎంఏ స్టేట్ ప్రెసిడెంట్ డా.రాకేష్, వద్దిరాజు, డా.కస్తూరి ప్రమీల, డా. అంజనిదేవి, డా.స్వప్న, డా.భాగ్యలక్ష్మి, డా.రాధిక, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరామనవరాత్రి ఉత్సవాల సందర్భంగా ధ్వజారోహణం ప్రతిష్ట

**జనగామ టౌన్, మార్చి11 ప్రభాతవార్త :** జనగామ జిల్లాకేంద్రంలోని 27వార్డులోని పాతబీట్ బజార్‌లో శ్రీరామ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం ధ్వజారోహణం ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రసాద్‌శర్మ నిర్వహించగా కార్యనరకమంలో మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్తా, పజ్జూరి గోపయ్య, కమిటీ సభ్యులు, అధ్యక్షులు పోకల వేణు, ఐత శ్రీకాంత్, సోమ హనుమంతరావు, బచ్చు అశోక్, నందు బజాజ్, బుస్సా పాండు, చందా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పటేల్‌గూడెంలో కోడెదూడల పంపిణీ

లింగాలఘణపురం, మార్చి11 ప్రభాతవార్త : బహుజన గోశాల ఆధ్వర్యంలో శనివారం లింగాలఘణపురం మండలంలోని పటేల్‌గూడెం గ్రామం పరిధిలో రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతు ల మీదుగా రైతులకు ఉచితంగా పదిమంది రైతులకు 20 కోడె దూడలూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాన గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లా డుతూ దేశానికి, రాష్ట్రానికి రైతు వెన్నముక అలాంటి రైతు వ్యవసాయ రంగంలో ఆదుకోవడం భరోసా కల్పించడం రైతుకు పశుసంపదను అందించడం కంటే ఇక గొప్ప సంపదలేదని రైతులు గోవులను పెంచడం వలన వాటినుంచి వచ్చే పేడ మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకుని అధికమైన దిగుబడులు పొందవచ్చునని, ఫెస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలనుఅ ందించిన వారమవు తామని ఆయన పిలుపునిచ్చారు. జనగామ జిల్లాలోగాని ఉమ్మడి వరంగల్ జిల్లాలో కానీ తెలంగాణ రాష్ట్రంలో అనేకచోట్ల రైతులకు ఉచితంగా కోడె దూడలు పంపిణీ చేస్తున్నట్లు, ఇంకా మీ బంధువుల్లో గానీ తెలిసిన వారు రైతులకు మేము సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఫెడరేషన్ ఆఫీస్‌సూపరింటెండ్ దుర్గమ్మ రోజా, గ్రామసర్పంచ్ పెండ్లి దేవేంద్ర మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ నక్కిరెడ్డి గోపేష్, వార్డుసభ్యులు, గోశాల ప్రతినిధులు రమేష్, గ్రామరైతులు పాల్గొన్నారు.



# ఎండుతున్న పంటపొలాలకు నిరసనగా మెరుపుధర్నా



బచ్చన్నపేట, మార్చి11 ప్రభాతవార్త : మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలో ఎండుతున్న పంటలకు నిరసనగా బచ్చన్నపేట చౌరస్తాలో మెరుపుధర్నా కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ రాష్ట్ర కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, జిల్లా కిసాన్ అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి పాల్గొని మాట్లా డుతూ వరిపంటలు ఎండిపోతున్నా యని, తపాస్‌పల్లి రిజర్వాయర్లు నింపి ప్రతిచెరువు నింపితే కనీసం సగంపంట అయినా చేతికి వస్తుం దన్నారు. అనంతరం ధర్నాచేస్తున్న కాంగ్రెస్‌నాయకులను పోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ వైస్‌చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గార్లపాటి మహిపాల్‌రెడ్డి, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్‌రెడ్డి, జిల్లా కిసాన్ కార్య దర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి, నియోజకవర్గ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డి నేటర్ జంగిటి నరేష్, నూకల భూపాల్‌రెడ్డి, అవధూత శ్రీనివాస్, ఎరుకల శ్రీనివాస్, నల్లా మహేం దర్, అల్వాల రమేష్, ఏనగల రాంరెడ్డి, పందిపెల్లి ఏళ్ల రెడ్డి, నీల మల్లేశ్, వలబోజు భాస్కరాచారి, నిమ్మకరుణాకర్‌రెడ్డి, అంజిగౌడ్, పాషా రవి పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పాలకుర్తి, మార్చి11 ప్రభాతవార్త : కేంద్ర బీజేపీ ప్రభుత్వం అను సరిస్తున్న ప్రజావ్యతిరేక విధానా లను నిరసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి చందునాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సీఐటీయు వ్యవసాయ కార్మికసంఘం, రైతుసంఘం ఆధ్వ ర్యంలో గీత కార్మికసంఘం భవనంలో మండల సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కింద న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద లకు ఉపాధి చూపిస్తున్న గ్రామీణ ఉపాధి పథకానికి నిధుల కోత పెట్టిందన్నారు. కనీసం 200 రోజుల పని కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం కంటే నిధులు తగ్గించిందన్నారు. సదస్సులో ఆయా సంఘాల నాయ కులు చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, సోమసత్య, ఏదునూరి మదార్, శ్రీలత, కె.బాబుకుమార్, కె.రమేష్, కె.పద్మ, ధనమ్మ, జి.శి వాని, ఎం.నరేష్, భాగ్య, జి.వెం కటమ్మ, రాము, శోభ, సుగుణ, రేణుక, అనిత, సైదమ్మ, శారద, ఎల్లయ్య, యాకమ్మ, సోమ నర్సయ్య, సులోచన పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన కడియం



రఘునాథపల్లి, మార్చి11 ప్రభాతవార్త : మండలంలోని కోమల్ల గ్రామ బీఆర్ఎస్ నాయకులు బండి రాములు-రమ దంపతుల కుమార్తె వివాహానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి శనివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతుసమన్వయ సమితి సభ్యులు మారజోడు రాంబాబు, మండల ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, బండి యాదగిరి, అన్నపురెడ్డి, పెంట సుమన్, పేరబోయిన రవి, మహేష్‌కుమార్, బంధకుమార్, నాయకులు బొంగు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి



పాలకుర్తి, మార్చి11 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని మాంగళ్య గార్డెన్స్‌లో శనివారం రాయపర్తి మండలం, గన్నారం గ్రామ ఉపసర్పంచ్ మండల శ్రీనివాస్ కుమారుడి వివాహానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, ఉపేందర్, భూమ రంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షలపట్ల భయం వీడాలి



జఫర్‌గడ్, మార్చి11 ప్రభాతవార్త : మండలంలోని తమ్మడపల్లి జి ఉన్నత పాఠశాలలో చదువుతున్న 16మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించి పరీక్షల పట్ల భయం వీడాలని ప్రణాళికతో సిద్ధమైతే విజయం సులభం అవుతుందని హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధి పల్లెరాజిరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలలో భయం లేకుండా సులువుగా ఉత్తీర్ణత సాధించేందుకు పలు అంశాలపట్ల అవగాహన కల్పించారు. విద్యా భ్యాసంలో పరీక్షలు సహజమని, వాటిని ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉత్సాహంగా ఉండాలన్నారు. లాస్టింగ్ థెరపీ యోగా ఆరోగ్య సూత్రాలను ఏకాగ్రత మేధోశక్తి పెంచుకునే మార్గాలను ఉన్నత పాఠశాలల పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు సర్దార్‌సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ

కొడకండ్ల, మార్చి11 ప్రభాతవార్త : మండలకేంద్రంలో ఆదివారం సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, మాజీ ఎమ్మెల్యే ఎన్.సుధాకర్‌రావు, నాగపురి రాజలింగం, జై గౌడ జాతీయ అధ్యక్షుడు రామారావు, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు రమణ, అంబాలనారాయణగౌడ్, గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెల్లికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరు కానున్నారని గౌడసంఘం అధ్యక్షుడు దేశగాని శ్రీశైలంగౌడ్ అన్నారు. గౌడ కుటుంబ సభ్యులు నేడు మండలకేంద్రంలో జరిగే సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఉదయం 10గంటలకు హాజరు కావాలని కోరారు. ఆడబిడ్డలు అందరు మంగళహారతులతో కాటమయ్య గుడివద్దకు ఉదయం 9.30గంటలకు రావాలని కోరారు. మండలంలోని అన్ని గౌడలు అందరు హాజరై విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షులు, డైరెక్టర్లుకోరారు.

# మనోవేదనతో మహిళ ఆత్మహత్య

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి11 ప్రభాతవార్త : కన్నపిల్లల యోగక్షేమాలు చూడకుండా భర్త తమకు ఉంటున్నాడనే మనోవేదనతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పగూడెం గ్రామానికిచెందిన కొడారి హైమ(35) జఫర్‌గడ్ మండలం షాపల్లి గ్రామానికిచెందిన కొడారి సాంబరాజుకు 17సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం కుమారుడు, కుమార్తె ఉన్నారు. భర్యభర్తల మధ్య గొడవలు రావడంతో గత ఎనిమిదేళ్లుగా హైమ తన ఇద్దరు పిల్లలతో ఇప్పగూడెంలో ఉంటున్నది. ఈ క్రమంలో సాంబరాజు మరోపెళ్లి చేసుకుని మరో భార్యతో షాపెల్లిలో నివాసం ఉంటున్నాడు. ఈమేరకు పిల్లల పోషణకోసం సాంబరాజు రెండు ఎకరాల భూమి, ఇల్లు హైమకు రాయించి ఇచ్చాడు. పిల్లల చదువులకు ఫీజులు కట్టాలని సాంబరాజును అడిగినా సహకారం చేయకపోవడంతోపాటు కనీసం భూమి కౌలు డబ్బులు కూడా ఇవ్వడం లేదని, ఈవిషయంపై మనస్థాపం చెందిన హైమ శుక్రవారం పురుగుల మందు తాగి పడిపోవడంతో గమనించిన ఆమె అన్న దామోదర్ స్టేషన్‌ఘన్‌పూర్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందింది. శనివారం ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మృతురాలు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ రాఘవేందర్ ఆదేశానుసారం ఎస్ఐ బోడకుంట్ల రాజమౌళి శవపంచనామా జరిపి పోస్టుమార్టం జరిపించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



# పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచిన ఇంటర్ ప్రశ్నపత్రాలు



జనగామ టౌన్, మార్చి11 ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి చెందిన ప్రశ్నపత్రాలను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచినట్లు డీఈసీ కన్వీనర్ బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 15నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరచడం జరిగిందన్నారు. జనరల్‌కు సంబంధించిన సెట్ ఎ, ఒకేషనల్ ప్రశ్నపత్రాలు శనివారం జిల్లాలోని జనగామ పోలీస్‌స్టేషన్‌లో పది పరీక్షాకేంద్రాలకు సంభందించి, అలాగే మూడు స్టేషన్‌ఘన్‌పూర్, నర్మెట, దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల, జఫర్‌గడ్‌లో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 18పరీక్షా కేంద్రాలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను పోలీస్‌స్టేషన్‌లలో భద్రపరిచినట్లు డీఈసీ కన్వీనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు, వి.లలిత పాల్గొన్నారు. అనంతరం డీఈసీ కన్వీనర్ బైరి శ్రీనివాస్ చైతన్య ప్యారా మెడికల్ జూనియర్ కళాశాలను సందర్శించి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లకు సెంటర్‌కు సంబంధించిన తగు సూచనలు చేశారు.

# చెన్నారావుపేటలో వ్యక్తి ఆత్మహత్య

చెన్నారావుపేట, మార్చి 11, ప్రభాతవార్త : ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని కట్టయ్యపల్లికి చెందిన లక్క మహేష్(40) అనే వ్యక్తి డీసీఎం డ్రైవర్‌గా పనిచేసేవాడన్నారు. పోషణ భారమై కుటుంబ కలహాలతో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నాడన్నారు. వారం రోజుల క్రితం భార్యను కొట్టడంతో ఆమె పుట్టింటికి వెళ్లిందన్నారు. దీంతో ఒక్కడే ఇంట్లో ఉన్నాడని సుమారు మూడు రోజుల క్రితం ఇంట్లో ఎవరు లేని సమయంలో మంచస్థానికి లోనై ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఇంటికి ఎవరు వెళ్లక తలుపులు తీయక అలానే ఉండిపోయాడన్నారు. ఇంట్లో నుండి దుర్వాసన రాగా గమనించిన సమీప వ్యక్తులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. వెంటనే ఎస్ఐ మహేందర్ ఘటన స్థలానికి చేరుకొని శవపంచనామా చేట్టారు. అప్పటికే శవం దుర్వాసన వస్తుందన్నారు. స్థానికంగా పోస్టుమార్టం పూర్తి చేశారు. మృతునికి కుమారుడు, కుమార్తె, భార్య సరిత ఉన్నారన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు.



పాలకుర్తి వార్త

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తెమట్టెలు అందించిన ముక్కెర



జనగామ, మార్చి11 ప్రభాతవార్త : జనగామ జిల్లా నర్మెట మండలం అమ్మాపురం గ్రామానికిచెందిన కుంటివిజయ-పర్వయ్య దంపతుల కుమార్తెసుమలత వివాహానికి పుస్తె మట్టెలను బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నర్మెట మండల అధ్యక్షులు ధరావత్‌రాజునాయక్, మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి శ్రీనివాస్‌రెడ్డి, మ్యాకల రమేష్, మండల కార్యదర్శి గంగం ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కందగట్ల ఉపేందర్, రాజు, కొమురెల్లి బ్రహ్మచారి, మోహన్, అశోక్, ఢిల్లీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్రవంతికి కామర్స్‌లో డాక్టరేట్...



ఎడ్యుకేషన్ కేయూ, మార్చి11 ప్రభాతవార్త : వరంగల్ ప్రాంతానికిచెందిన నాగేనేని స్రవంతికి తెలంగాణ యూనివర్శిటీ కామర్స్ విభాగంలో ప్రొఫెసర్ ఎం.యాదగిరి పర్యవేక్షణలో "ఇంపాక్ట్ ఆఫ్ టెక్నాలజీ ఆన్ పర్ఫామెన్స్ ఆఫ్ బ్యాంక్స్ - ఏ కంపారేటివ్ స్టడీ" అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి గాను యూనివర్శిటీ అధికారులు పీహెచ్‌డీ ప్రధానం చేయడం జరిగింది. డాక్టరేట్ అవార్డు పొందిన స్రవంతి ప్రస్తుతం ఏవీవీ కళాశాలలో కామర్స్ విభాగంలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. పీహెచ్‌డీ అవార్డు పొందిన స్రవంతిని కళాశాల తోటి అధ్యాపకులు రవీందర్, వేణుగోపాల్, కళ్యాణి, శిరీష, అర్చన, రాజేందర్‌రెడ్డి, కళాశాల సిబ్బంది అభినందించి ఘనంగా సన్మానించారు.

# బీఆర్ఎస్ శ్రేణులు ఆధ్వర్యంలో బండి దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 11, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను నిరసనగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నియోజకవర్గం కేంద్రంలో ఖమ్మం బీఆర్ఎస్ నగర పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఖమ్మం నగరం ఇల్లందు క్రాస్ రోడ్ సర్కిల్ నందు పెద్ద ఎత్తున ఆందోళన శనివారం నిర్వహించారు. తొలుత రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయం నుండి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఇల్లందు సర్కిల్ నందు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసనలో మేయర్ పునుకొల్లు నీరజ, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యాఖ్యాలకు చోటు లేదు. సంజయ్ అధ్యక్షుడు అయ్యాక రాజకీయ విలువలు పడిపోయామన్నారు. ఈ కేసులకు భయపడమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్లు రావూరి కరుణ, అలియా, సరస్వతి, విజయనిర్మల, తోట ఉమరాణి, మాటేటి అరుణ, గజ్జెల లక్ష్మీ,చరావర్తి శరత్, వలరాజ్, నాయకులు తోట రామారావు, తోట వీరభద్రం, శోభరాణి, షకీనీ, కొల్లు పద్మ, తార రమాదేవి, తాజుద్దీన్, దేవభక్తుని కిషోర్, బొమ్మెరవ రాంమూర్తి, కన్నం ప్రసన్న, రాంమోహన్, ముక్తార్, ముజాహిద్, నెమలి కిషోర్, మాటేటి కిరణ్, వంకుడోత్ సురేష్, రహీమ్, షంషుద్దీన్, ఈ బిక్షం, ఉస్మాన్, సైదారావు, తీగల నర్సింహారావు, బి నాగేశ్వరావు, వీరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమాలకు పాల్పడితే ఔట్

**100 పడకల ఆసుపత్రిలో**

**అక్రమ నియామకాలు**

**వైద్య విధాన పరిషత్**

**విచారణలో బట్టబయలు**

**డాక్టర్ ఆకుల సంజీవయ్యపై వేటు**

**డీసీహెచ్ఎస్‌గా జీడీ**

**తిరుపతి నియామకం**

*భూపాలపల్లి, మార్చి11, (ప్రభాతవార్త)*

జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిలో పలు అవినీతి అక్రమాల నేపథ్యంలో గత కొంత కాలంగా విచారణ చేపట్టిన తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారులు ఎట్టకేలకు డీసీహెచ్ఎస్‌గా పని చేస్తున్న డాక్టర్ ఆకుల సంజీవయ్యపై క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. 100 పడకల ఆసుపత్రి డీసీహెచ్ఎస్‌గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సీహెచ్‌సీలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పనిచేస్తున్న జీడీ తిరుపతికి పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించటం కోసం మంజూర్‌నగర్ వద్ద 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి కోట్లాది రూపాయల వ్యయంతో వసతులు కల్పించి వైద్య ఆరోగ్య ఉద్యోగులు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టింది. గత కొంత కాలంగా జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నది. కాగా 100 పడకల ఆసుపత్రి డీసీహెచ్ఎస్‌గా డాక్టర్ ఆకుల సంజీవయ్య కొనసాగిన సమయంలో వైద్య ఆరోగ్య ఉద్యోగులు, సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించటంతో పాటు సమయానికి విధులకు హాజరు కాకుండా పోవటం వంటి పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. అంతే కాకుండా గత ఏడాది డిసెంబర్ మాసంలో బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన ఈరగాని మమత పురిటి నొప్పులతో ఆసుపత్రికి రాగా డెలివరీ అనంతరం శిశువుకు ఊపిరాడక మృత్యువాత పడిన సంఘటన సంచలం సృష్టించింది. ఇందుకు ఆ సమయంలో విధులు నిర్వహించిన డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగులతో పాటు 100 పడకల ఆసుపత్రి డీసీహెచ్ఎస్‌గా పనిచేస్తున్న డాక్టర్ సంజీవయ్య నిర్లక్ష్యంకు నిదర్శనంగా మారింది. ఇదిలా ఉండగా 100 పడకల ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో గత కొన్ని మాసాల క్రితం నోటిఫికేషన్ విడుదల చేయగా జిల్లా కలెక్టర్‌తో ప్రమేయం లేకుండా డీసీహెచ్ఎస్‌గా పని చేసిన డాక్టర్ సంజీవయ్య ఇష్టారాజ్యంగా భర్తీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంలో విచారణకు ఆదేశించిన అధికారులు, ఆరోపణలు రుజువు కావటంతో డాక్టర్ ఆకుల సంజీవయ్యపై క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీ విషయంలో కొంత మంది అధికారులతో కలిసి డాక్టర్ సంజీవయ్య నిభందనలకు విర్ధుదంగా నియామకాలు చేపట్టి, పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకున్నట్లు నిర్ధారణ అయినట్లు సమాచారం. ఇదిలా ఉండగా భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రి డీసీహెచ్ఎస్‌గా డాక్టర్ జీడీ తిరుపతి నియామకం కాగా భాధ్యతలు చేపట్టనున్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఇన్సూరెన్స్ పాలసీల మేళా

*భూపాలపల్లి, మార్చి11, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి తపాల శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఆర్‌పిఎల్ఐ, పిఎల్ఐ మేళా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ తెలిపారు. తపాలశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులంతా కలసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలని కోరారు. ఈనెల 14న రేగొండలో ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు చిట్యాలలో, 15న 11 గంటలకు చెల్పూర్ సబ్ పోస్టాఫీస్‌లో చెల్పూర్, గణపురం వారికి, మధ్యాహ్నం 2 గంటలకు కేటీపిపి, భూపాలపల్లి వారికి మేళా నిర్వహించటం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని వారికి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బెనిఫిట్స్ పొందే అవకాశం కలిగిన పాలసీలను వివరించి లక్ష్యంను చేరుకునేందుకు సహకరించాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

*సారపాక, (ప్రభాతవార్త) :*

ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వ విప్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపుమేరకు బుధవారం బీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అదేవిధంగా కార్పొరేట్ కంపెనీల బినామీ మోడీకి, నిరంకుశ బిజేపీ ప్రభుత్వానికి మత కలహాలు తప్ప ఏమీ తెలియని గుజరాతి బానిస బండి సంజయ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ .. మహిళల పట్ల బిజేపీ వాళ్ళు అసభ్యకరంగా మాట్లాడడం బాధాకరమని,



ఇదేనా మీ సిద్ధాంతం అని, మహిళలు ఇచ్చే గౌరవం ఇదేనా అని మీ కుటుంబాల్లో కూడా మహిళలు ఉన్నారని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఖబర్దార్ బండి సంజయ్ అంటూ మీ పద్ధతి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలు దేశవ్యాప్తంగా మీకు బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, తెలంగాణ ఉద్యమ నాయకులు పొడియం నరేంద్ర, సీనియర్ నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, భూపెల్లి నర్సింహారావు, వారాల వేణు, బండారి లక్ష్మీనారాయణ, వెంకటరమణ, సారపాకటౌన్ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మి చైతన్యరెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు, సారపాక పట్టణ నాయకులు భారత రాష్ట్ర సమితి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి ఆధ్వర్యంలో పోటీలు



*భూపాలపల్లి, మార్చి11, (ప్రభాతవార్త)*

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో శనివారం మహిళా కౌన్సిలర్‌లకు, మెప్మా సిబ్బందికి, సానిటేషన్ సిబ్బందికి, ఎస్‌హెచ్‌జి మెంబర్స్‌కు పలు రకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పూజారి అవినాష్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారిణి బుర్ర సునిత తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ అడిగే అధికారులు సంక్షేమంపై చూపరా...?

*భూపాలపల్లి, మార్చి11, (ప్రభాతవార్త)*



కార్మికుల సేఫ్టీ విషయంలో హెల్మెట్ పెటుకోమని చెప్పే అధికారులు గనుల వద్ద కనీస సౌకర్యాలను కల్పించటం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య అన్నారు. శనివారం భూపాలపల్లి ఏరియాలోని కెటికె 1వ గని వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడుతూ కెటికె 1వ గనిలో క్యాంటీన్‌లో కార్మికులకు అవసరమైన సదుపాయాలు కల్పించటం లేదని ఆరోపించారు. కార్మికుల సంక్షేమానికి నిధులు సైతం ఖర్చు చేయకుండా నామమాత్రంగా చేపట్టడం సరికాదన్నారు. అదే విధంగా సెక్యూరిటి పోస్టుల వద్ద ఫర్నిచర్, ఫ్యాన్లు ఏర్పాటు చేయటం లేదని అన్నారు. కేవలం ఉత్పత్తి విషయంలో మాత్రమే దృష్టి సారిస్తున్న అధికారులు కార్మికుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగాల రామస్వామి, తోట రమేష్, శ్రావన్, నరసింహులు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సోషల్ మీడియా సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర స్థాయి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ సమావేశం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ది దేవా శనివారం హాజరయ్యారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ సెక్రటరి రోహిత్‌చౌదరి, తదితర జాతీయ నాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో సోషల్ మీడియా తరుపున కనుబుద్ది దేవా హాజరై భవిష్యత్తులో పార్టీ తీసుకోవాల్సిన చర్యలను ఢిల్లీ పెద్దలు తెలిపినట్లు విలేకర్లకు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసాడు.



## ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*



మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఆదివాసీ ఎంప్లాయి కే.వీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శనివారం 6వ రోజుకు చేరుకున్నాయి. లక్ష్మీనగరం వర్సెస్ పెద్దనల్లబెల్లి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో లక్ష్మీనగరం టీం విజయం సాధించగా ఆ టీంలోని ఆటగాడు ఉపేంద్రకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఆర్లగూడెం ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, లక్ష్మీనగరం గ్రామస్తులు పంపన శివరాం, గుడ్ల తాతారావు చేతులమీదుగా అందించారు. మరో మ్యాచ్‌లో మారేడుబాక, ఎర్రబోరు గ్రామాల టీంలు తలపడగా మారేడుబాక టీం విజయం సాధించింది. ఆ టీంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన గోపాలక్రిష్ణ అనే క్రీడాకారుడిని మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఆదివాసేన నాయకుడు కొర్సా నరేష్, ఫెర్టిలైజర్ షాపు యజమాని శ్రీకాంత్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు మల్లుదొర, ముత్యాల రాథ, సుమన్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## కవితపై ఈడి విచారణ అప్రజాస్వామికం

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త) :*

బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్రం దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడం ఏమాత్రం సరికాదని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు సయ్యద్ సాబీర్ హుస్సేన్ శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను ఈడీ విచారిస్తున్నదని ఇది అప్రజాస్వామికమని పేర్కొన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కక్ష్య సాధింపులో భాగంగానే కేంద్రం ఇలాంటి ఎత్తుగడలకు తెరలేపుతోందన్నారు. ఇటువంటి చర్యలకు తెలంగాణ సమాజం భయపడదని అన్నారు.

## బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి



*మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి11,ప్రభాతవార్త:*
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కించపరిచేవిధంగా మాట్లాడిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ రాష్ట్ర మహిళాలోకానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని మహిళలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నెహ్రూసెంటర్‌లో బండిసంజయ్ చిత్రపటంపై ఇంకు చల్లి నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఉద్దేశ్యపూర్వకంగా మాట్లాడాడని వెంటనే తన మాటలు వెనక్కితీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వైస్‌చైర్మన్ ఎండి.ఫరీద్, బొనగిరి గంగాధర్, రఘు, రాజ్‌కుమార్, శంకర్, జున్ను మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలోనే రాజకీయ చైతన్యం



*కురవి,మార్చి11,ప్రభాతవార్త:*
తెలుగుదేశం పార్టీ హయాంలోనే తెలంగాణలో రాజకీయ చైతన్యం వచ్చిందని టిడిపి మానుకోట పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు అన్నారు. టిడిపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని సుదనపల్లి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ముందుచూపుతో తీసుకున్న నిర్ణయాల ఫలితాలు ఈ రోజు తెలంగాణ ప్రజలు పొందుతున్నారన్నారు. టిడిపి తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆరకమైన తీర్పు తెలంగాణ ప్రజానీకం ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దారావత్ వెంకటేశ్, పెరం వీరస్వామి, రోట్టె లింగయ్య, ఉపేందర్, రవి, రాములు,మనెమ్మ,వెంకన్న, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గొర్లకాపరుల భూముల జోలికోస్తే సహించేది లేదు



*కురవి,మార్చి11,ప్రభాతవార్త:*
గొర్లకాపరుల భూముల జోలికోస్తే సహించేది లేదని గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ హెచ్చరించారు. శనివారం మండలంలోని కందికొండ గ్రామానికి చెందిన వర్షబోయిన వెంకన్న-కలమ్మలు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య తమ ఇంటిని కబ్జాచేయడానికి ప్రయత్నించాడని గొర్రెల,మేకల సంఘానికి పిర్యాదు చేయగా వారి కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని కందికొండ గ్రామంలో కోర్టుకేసు పెండింగ్‌లో ఉన్న గొర్లకాపరుల ఇంటిపైకి జేసిబితో వచ్చి వీరంగం సృష్టించి ఇల్లు కూలగొడుతానని దౌర్జన్యం చేసిన మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్యపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత 30సంవత్సరాల నుండి బాధితులు ఆ ఇంటిలోనే నివాసం ఉంటున్నారని ఇప్పుడు పుల్లయ్య వచ్చి ఈ స్థలంపై రైతుబంధు కూడా తీసుకుంటున్నానని, పాస్‌బుక్ కూడా ఉందనడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇంటి జాగపై రైతుబంధు ఎలా ఇస్తున్నారో పరిశీలించి అట్టి పట్టాపాస్‌బుక్కును రద్దుచేయాలని అన్నారు. ఆయన వెంట సంఘం జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య, ఉపాధ్యక్షుడు కొమ్మనబోయిన యాకయ్య తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి




*గార్ల, మార్చి11 ప్రభాతవార్త:*
గత 20సంవత్సరాల నుండి పొదుపు సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఐకెపి విఓఏ,లకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం(సిఐటియు) రాష్ట్రనాయకులు సుధాకర్, మౌనిక, అద్యక్షులు బొల్లఉమా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మంగపతిరావు భవన్ ఆవరణంలో సంఘం నాయకులు సమావేశంలో పాల్గొని రాష్ట్రవ్యాప్తిసమ్మెను జయప్రదం చేయాలని మండల కమిటి ఆద్వర్యంలో పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఈనెల 16, 17, 18వ తేదీలలో జరుగు సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో 18,500మంది విఓఏలు గ్రామస్థాయిలో పనిచేస్తున్నారని, వీరికి గౌరవవేతనంగా 26వేలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని, ఆరోగ్యభీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు, మరణించిన విఓఏల కుటుంబాలకు 10లక్షల ఆర్థిక సహయం అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి మోడెంవినోద, రమా, రజిని, ఉమా, చంద్రకళ, స్వప్న, సురేష్, సైదులు, మాంగ్య, విజయ్‌కుమార్, తదితరులున్నారు.

## వివాహ శుభకార్యక్రమంలో పాల్గొన్న కోరం



*గార్ల, మార్చి11 ప్రభాతవార్త:*
శనివారం స్థానిక క్రిష్ణతార ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేసిన మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ కుమారుడు మాళోత్ పవన్‌తేజ్ వివాహ శుభకార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహన్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచైర్మన్ కోర కనకయ్య ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఎంపిపి మూడ్ శివాజిచౌహన్, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులతో కలిసి నూతన వధువరులు మాళోత్ పవన్‌తేజ్ మంజుల,లను అక్షింతలు వేసి దీవించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, ధనియాకుల రాజకుమారి, పసుపులేటి సుజాత, మన్నేపల్లి సుగుణాదేవి, మండల కోఆప్షన్ సభ్యులు ఖధీర్‌బాబా, కాంగ్రేస్ పార్టి జిల్లా అద్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చంద్రారెడ్డి, నియోజకవర్గ నాయకులు గుగులోత్ కిషన్, మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, వివిధ రాజకీయపార్టిల నాయకులు కందునూరి శ్రీనివాస్, పానుగంటి రాధాకృష్ణ, గుండా వెంకటరెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, యాకూబ్‌పాష, రాజశేఖర్, తదితరులున్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

*దేవరకొండ,మార్చి11,ప్రభాతవార్త:*
తెలంగాణ మహిళా సమాజాన్ని కించపరిసేనత మహిళలు ఊరుకోరని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచితవ్యాఖ్యలకు నిరసనగా శనివారం దేవరకొండలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను గౌరవించలేని దౌర్భాగ్య స్థితిలో బిజెపి ఉందని,వారు చేసే అన్యాయాలను ఎదిరిస్తే కేసులు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి రాష్ట్రంలో రోజురోజుకు ఆధరణ తగ్గుతున్నందున రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ,రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడమే బండి సంజయ్‌కు ఉన్నపని అన్ని అన్నారు. బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని, తెలంగాణ మహిళ సమాజాన్ని కించపరిస్తే మహిళలు చెప్పుతో కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి, పొన్నబోయిన భూదేవి సైదులు, తస్కిన్ సుల్తానా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుహన్మంత్ వెంకటేష్‌గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,మహిళలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనఽ్నరు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వేర్వేరు ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు

*మరిపెడ,మార్చి11,ప్రభాతవార్త:*



అతివేగంగా వచ్చి వాహనదారునికి కారు ఢీకొనడంతో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మున్సిపాలిటి కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం లోక్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని మామోజీతండాకు చెందిన రమేష్ వ్యక్తిగత పనుల నిమిత్తం మరిపెడ మున్సిపాలిటి కేంద్రానికి ద్విచక్రవాహనంపై వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో మున్సిపాలిటి కేంద్రంలోని హానీ దాబా సమీపాన ఎదురుగా కారు వచ్చి ఢీకొనడంతో రమేష్ కాలు విరిగింది. స్థానికులు గమనించి 108 వాహనంలో మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మరిపెడ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన ధరావత్ నరేష్ మరిపెడ పట్టణంలో తన బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో వాహనం అదుపుతప్పి నర్సయ్య హోటల్ సమీపాన డివైడర్‌ను ఢీకొట్టడంతో నరేష్ తలకు బలమైన గాయాలవడంతో క్షతగాత్రున్ని మెరుగైన వైద్యం కొరకు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.


## హమాలీ వెల్ఫేర్ బోర్డు కోసం దశలవారి పోరాటాలు



*మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి11,ప్రభాతవార్త:*
రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఐదులక్షల మంది హమాలీ కార్మికుల రక్షణకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని దశలవారి పోరాటాలు నిర్వహించనున్నట్లు సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వాల ఖజానాలు నింపే కార్మికుల సంక్షేమం కోసం పాలకులు ఎలాంటి సంక్షేమ చర్యలు చేపట్టడంలేదని విమర్శించారు. కేంద్రబీజేపీ తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌ల వలన సాదించుకున్న హక్కులు హరించబడుతాయని, కార్మికులను కట్టుబానిసలుగా మారుస్తాయని, పనిగంటలు ప్రమాదంలోకి నెట్టివేయబడుతాయన్నారు. హమాలి కార్మికులకు పనిభద్రత, గుర్తింపుకార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాధభీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై ఈ నెల 15నుండి 25వరకు దశలవారి ఉద్యమాలు నిర్వహిస్తామని, కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షునిగా రేఖ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బత్తుల వెంకన్న, వెన్ను మోహన్, ప్రధానకార్యదర్శిగా కుమ్మరికుంట్ల నాగన్న, సహాయకార్యదర్శులుగా తోట శ్రీనివాస్, సట్టు సత్యం, తోట యాకయ్య, కోశాధికారిగా పొతుగంటి మల్లయ్యలు ఎన్నికయ్యారు. సీఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

*మహబూబాబాద్,మార్చి11,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని అనంతాద్రి దేవాలయ వెంకటేశ్వర స్వామిని శనివారం జిల్లా కలెక్టర్ కె.శశాంక సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌ను సన్మానించి ఆలయ ముఖచిత్రంతో కూడిన జ్ఞాపికను బహుకరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్ మూడునాళ్ల ముచ్చటేనా

-ప్రమాదాల నిలయంగా డివిజన్ కేంద్రం

-చోద్యం చూస్తున్న అధికారులు

*తొర్రూరు రూరల్, మార్చి 11, ప్రభాతవార్త*

పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రధానకేంద్రం అయిన తొర్రూరు రెవిన్యూ డివిజన్‌కేంద్రంలో ట్రాఫిక్ పరిస్థితి మూడునాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. గతంలో లక్షలు ఖర్చుచేసి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆ సిగ్నల్ గత కొన్ని నెలల నుండి పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం వలన ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. ముఖ్యంగా వరంగల్-ఖమ్మం-మహబూబాబాద్ ,సూర్యాపేట జిల్లాలకు వెళ్లే ప్రధాన రహదారుల్లో సిగ్నల్ లైట్స్ పనిచేయకపోవడం వలన ఎదో ఒక సమయంలో ప్రమదాలు చోటుచేసు కుంటున్నాయి. దీంతో ప్రాణాలు గాలిలో కలిచిపోతున్నాయి. పట్టణాలల్లో ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయకపోతే వెంటనే సంబందిత శాఖ అధికారులు మరమ్మ తులు చేపట్టి ప్రజలకు ఉపయోగ పడేవిధంగా చేయాల్సింది పోయి నెలలు గడుస్తున్నా అలా చేపట్టకపోగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికులు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యంగా ఈ ప్రాంతంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాక ర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ అధికారులు ఇంత నిర్లక్ష్యం చూపడం ఎంటని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వివిధ పనుల కోసం వాహనాల ద్వారాకాని, కాలినడక కాని రోడ్డు దాటాలంటే



ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని వెళ్లే పరిస్థితి దాపురిస్తుందని ఇలాగైతే రోజుకో ప్రాణం గాలిలో కలిచే ప్రమాధం ఏర్పాడు తుందన్నారు. ఇప్పటికైనా సంబందితశాఖ అధికారులు ట్రాఫిక్ సిగ్నల్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చి ప్రమాధాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మండల కేంద్రంలో పోలీసులు వాహన తనిఖీ

*నెల్లికుదురు, మార్చి 11, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో స్థానిక ఎస్సై రాణా ప్రతాఫ్ శనివారం వాహన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.....వాహనదారులు తప్పనిసరిగ్గా డ్రైవింగ్ లైసెన్సు కల్గి ఉండాలని, వాహనాన్ని ధృవీకరించే ధృవీకరణ పత్రాలను తమవెంట ఉంచుకోవాలన్నారు. వాహనానికి స్పష్టంగా కనిపించే విదంగా వాహన నెంబర్‌ప్లేట్ కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడిపితే వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. వాహన ఛోదకులు రొడ్డు నిబంధనలు పాటిస్తూ,అతివేగం పనికిరాదని, మితవేగంతో సురక్షితంగా తమతమ గమ్య స్థానాలకు చేరుకోవాలని వాహనదారులకు సూచించారు. కార్యక్రమంలో బాగంగా పలు వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లుతోపాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## ఆహారపు అలవాట్లపై అవగాహన సదస్సు

*కోదాడ రూరల్, మార్చి 11 ప్రభాతవార్త*




అన్ని రకాల పోషక విలువలు గల ఆహార పదార్థాలను తినడం వలనే పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల సాధ్యమని మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ పొట్టా కిరణ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. ఆహార పదార్థాలపై అవగాహన కల్పిస్తూ శనివారం స్థానిక మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవన విధానంలో ఫాస్ట్, జంక్, కల్తీ ఆహార పదార్థాలను విరివిగా వినియోగించడం వలన మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ప్రాథమిక దశలో పిల్లల ఆహారపు అలవాట్లపై తగిన శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. వాటిలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీవాసులు పాల్గొని వంటకాలను తిలకించారు.

## ప్రజాచైతన్యయాత్రను జయప్రదం చేయాలి

*దంతాలపల్లి, మార్చి 11, ప్రభాతవార్త*



కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపరిచి ప్రజలను చైతన్యపరుచడమే లక్ష్యంగా ఈ నెల 17న నిర్వహిస్తున్న చైతన్యయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యవర్గ సభ్యుడు అలువాల వీరన్న అన్నారు. శనివారం బండి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యం మీద దాడి జరుగుతుందని, దేశ సంపదలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గుడిగంటి మోహన్, వెంకన్న,నాగరాజు,దైదవెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని వీడాలి

*కోదాడ రూరల్, మార్చి 11 ప్రభాతవార్త*



విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని ఎంఈవో సలీం షరీఫ్, వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగండ్ల రాజశేఖర్‌లు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల పట్ల ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి పరీక్షల్లో 11 పేపర్లకు బదులుగా ఆరు పేపర్లతోనే పరీక్ష నిర్వహిస్తున్నందున పరీక్ష విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం కోసం అలుపెరగకుండా శ్రమిస్తే విజయం మీ స్వంతమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జరగనున్న పదవ తరగతి ఫలితాల్లో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజారావు, రామకృష్ణ, భిక్షం తదితరులు పాల్గొన్నారు.




## తృటిలో తప్పిన కారు ప్రమాధం

*నెల్లికుదురు, మార్చి 11, ప్రభాతవార్త*



మండలంలోని సంద్యాతండా శివారులో అతివేగంతో ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి, పక్కనే ఉన్న పొలంలోకి దూసుకెళ్లిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే హైద్రాబాద్ ఉప్పల్ ప్రాంతానికి చెందిన ప్రయాణికులు జిల్లా కేంద్రం మహబాద్‌లో ఓ పంక్షన్ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో నెల్లికుదురు మీదుగా ఉప్పల్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో ఉన్న నెల్లికుదురు మండలం సంద్యతండా శివారులో కారు అదుపు తప్పడంతో పొలంలోకి దూసుకెళ్ళింది.కానీ అందులో ప్రయాణిస్తున్న వారికి ఏమి ప్రమాధం సంభవించక ప్రమాధం తృటిలో తప్పింది.దీనితో కారులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు ఊపిరిపీల్చుకున్నారు.

## చైతన్య సభను విజయవంతం చేయాలి

*తొర్రూరు రూరల్, మార్చి 11, ప్రభాతవార్త*



ఈ నెల 15న హైద్రాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించే బహుజనుల రాజకీయ చైతన్య సభను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్‌మాదిగ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో పితామహుల జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మహంకాళి మల్లేష్, ధర్మారపు నాగయ్య, రావిశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు ప్రజావాణికి కలెక్టర్ రాక

*తొర్రూరు రూరల్, మార్చి 11, ప్రభాతవార్త*



ఈ నెల 13న తొర్రూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో పాల్గొని విజ్ఞప్తులను స్వీకరించనున్నట్లు తొర్రూరు ఆర్డీఓ రమేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. సోమవారం ఉదయం 10.30గంటల నుండి 12.30గంటల వరకు నిర్వహించే ప్రజావాణిలో పాల్గొననున్నట్లు కలెక్టర్ తెలిపారు. డివిజన్‌పరిధిలోని అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. డివిజన్‌లోని అన్ని మండలాల ప్రజలు తమ ధరఖాస్తులను అందజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

## హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

*మునగాల, మార్చి 11 ప్రభాతవార్త*

పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వని కళాశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు పుల్లూరి సింహాద్రి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కార్పోరేట్ కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించలేదని హాల్ టికెట్లు ఇవ్వడం లేదని దీని కారణంగా అనేక మంది విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇలాంటి కళాశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోని కాలేజీతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ హాల్‌టికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# రెండు క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

### బొలెరో వాహనం సీజ్: ఇద్దరిపై కేసు నమోదు

కేసముద్రం, మార్చి 11, ప్రభాతవార్త

ఓ బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రెండు క్వింటాళ్ల నల్లబెల్లం పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు కేసముద్రం ఎస్ఐ తిరుపతి తెలిపారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్లో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా బెల్లం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అందులో 20 క్వింటాళ్ల బెల్లంతో పాటు క్వింటా పటికను తరలిస్తున్నట్లు తెలిపారు. బీదర్ నుండి అర్పనపల్లి శివారు కిష్టాపురంతండాకు ఈ బెల్లం, పటిక తరలిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు బాధ్యుడైన అదే తండాకు చెందిన బానోతు ఈర్య, బొలెరో వాహన డ్రైవర్, యజమాని అయిన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్కు చెందిన వట్టె శ్రీనివాస్లను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బెల్లం, పటికతో పాటు బొలెరో వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.






# ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్



కేసముద్రం, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నదని డిసిసి అధ్యక్షుడు భరత్చందర్రెడ్డి, నియోజక వర్గ నాయకుడు డాక్టర్ మురళీ నాయక్లు ఆరోపించారు. కేసముద్రం మండలంలో డిసిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాత్సేహాత్ జోడో కార్యక్రమంలో భాగంగా శనివారం పలు తండాలు, గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడారు. బిఆర్ఎస్పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో విఫలమైందన్నారు. అర్హులైన వారికి అందరికి ఆసరా పెన్షన్లు, పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయ డంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లాలో ఆత్మహత్యలకు పాల్పడ్డ 29 మంది రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఇప్పటి వరకు ఆదుకోలేకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో దస్రునాయక్, అంబటి మహేందర్రెడ్డి, మట్ట గడుపుల యాకుబ్, గుగులోతు రాము, వాంకుడోతు బాబులాల్, జాటోతు సుందర్, వెంకన్న, సంతోష్, సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



కేసముద్రం, మార్చి 11, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శివరామగిరి ఆలయం, బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయంలో శనివారం ఉదయం నుండి పూజలతో పాటు హోమాలు నిర్వహించి అదే రోజు రాత్రి స్వామివారి కళ్యాణం కనుల పండుగగా జరిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిఐ బుర్ర నరేష్, రజిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జి సర్పంచ్ ఎలబోయిన సారయ్య, విజేందర్, బండారు వెంకన్న, మంచాల శంకర్, శాగంటి శ్రీనివాస్, సుదగాని విజేందర్, ఏటురోజు బ్రహ్మచారి, మంచాల కుమార్, కంకల కుమార్, దేవయ్య, బీరయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై విచారణ జరిపించాలి



కేసముద్రం, మార్చి 11, ప్రభాతవార్త

మహిళా సర్పంచ్ పట్ల వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే రాజయ్యపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరిపించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. మహిళా సర్పంచ్కు న్యాయం చేయాలని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవైందని, ఒక గ్రామ ప్రథమ పౌరురాలికే భద్రత లేని పరిస్థితిలో సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికార పార్టీ నాయకుల ఆగడాలు శృతిమించి పోతున్నా కూడా సిఎం పట్టించుకోవడం లేదన్నారు. ధర్మసాగర్ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ ప్రభుత్వం ఎమ్మెల్యేను బర్తరఫ్ చేయాలని, బాధిత మహిళా సర్పంచ్కు అండగా ఉండాలని ఆయన డిమాండ్ చేసారు.

## బోధన ఉపకరణాల ప్రదర్శన మేళ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



స్థానిక భద్రాచలం మదర్ థెరిసా బిఎడ్ కళాశాల నందు ఘనంగా టిఎల్ ఎం(టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళ నిర్వహించారు. ఛాత్రోపాధ్యాయులు అందరూ తమ బోధన సంబంధ లెర్నింగ్ మెటీరియల్ను ప్రదర్శిస్తూ వాటి ప్రత్యేకతలు, బోధన ఉపకరణాల ప్రదర్శన వల్ల విద్యార్థులకు చేకూరే లాభాలను వివరిస్తూ సబ్జెక్టుల వారీగా ప్రదర్శించారు. భౌతిక సంబంధ ఉపకరణాలు జీవశాస్త్ర సంబంధం ఉపకరణాలు అత్యంత ప్రభావితంగా ఉండి, వచ్చిన అతిధులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకులం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగయ్య, ఉపాధ్యాయులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయుటకు సహకరించిన బిఎడ్ కళాశాల అధ్యాపకులను, ప్రిన్సిపాల్ని కళాశాల చైర్మన్ తోటమల్ల వెంకటరమణ అభినందించారు.

## ఈ నెల 31 వరకు సీపీఆర్ఎంఎస్ ధరఖాస్తు చేసుకోవాలి

**-మణుగూరు ఏరియా జీఎం డి.రాంచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11:

సింగరేణి సంస్థలో పని చేస్తూ రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఈ నెల 31 తేదీ వరకు కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీమ్(సీపీఆర్ఎంఎస్) లో చేరుటకు ధరఖాస్తు చేసుకోవచ్చు అని సింగరేణి సంస్థ యాజమాన్యం ధరఖాస్తు గడువు పొడిగించినట్లు మణుగూరు ఏరియా జీఎం డి.రాంచందర్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. గతంలో సకాలంలో ధరఖాస్తులు చేసుకోలేని వారికి మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ గడువు పొడిగించినట్లు తెలిపారు.

## కవితపై చేసిన వ్యాఖ్యలపై నిరసనగా బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై నిరసనగా శనివారం భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మను దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అరికెల్ల తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రతి భారతీయుడు స్త్రీలను గౌరవించే సాంప్రదాయం ఉందని, ఈ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి ములకలపల్లి మదారి గ్రంథాలయం చైర్మన్ మామిడి పుల్లరావు, విద్యార్థి డివిజన్ నాయకులు ఎండి.బషీర్, సీనియర్ నాయకులు తాళ్ల రవికుమార్, కోటగిరి ప్రమోద్ కుమార్, చాట్ల రవికుమార్, ఎల్సి ఒకటో వార్డు అధ్యక్షులు మామిళ్ల రాంబాబు, 11వ వార్డు అధ్యక్షులు ఒగ్గ రమణ, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు చారి, మాజీ మహిళా మండల అధ్యక్షులు ఎండి.ముంతాజ్, ఈర్ల భారతి, మాదాసు సాయికుమారి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి మైదులి బేబీ, జాగృతి, అధ్యక్షురాలు పద్మప్రియ, ఉగ్గ అనురాధ, సత్యవేణి, మాజీ కనకదుర్గమ్మ చైర్మన్ సీతామహాలక్ష్మి, రమాదేవి, లక్ష్మి పాల్గొన్నారు.



## చలివేంద్రంను ప్రారంభించిన ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం, మార్చి 11 ప్రభాతవార్త:

స్థానిక బైపాస్రోడ్ ప్రాంతం లో తారకరామ ఆటోనగర్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాల కృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ వారిని ఈ సందర్భంగా అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రామారావు, సొసైటీ

# ప్రమాదకర స్థితిలో గుండ్ల వాగు ప్రాజెక్ట్ తూములు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
గోవిందరావుపేట మండలంలోని గుండ్లవాగు ప్రాజెక్టు తూములు అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. తూముల ప్రాంతంలో లాక్‌ల పైభాగంలో వేసిన ఐరన్ షీట్ రేకులు తుప్పు పట్టి కూలిపోయే దశలో ఉన్నాయి. అక్కడకు వెళ్లి తూములను పరిశీలించేందుకు వెళ్లిన ప్రజలు, అధికారులు కూడా జంకుతున్నారు. ఎక్కడ కూలిపోతుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ చూస్తూ వెళ్ళిపోతున్నారు. అప్పుడేప్పుడో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో మండలంలోని కర్లపెల్లి గ్రామం శివార్లు గుండ్లవాగుపై ఈ ప్రాజెక్టు నిర్మించారు. పూర్తిగా మట్టి కట్టతో నిర్మితం కావడంతో ప్రాజెక్ట్ ఉధృతికి కట్టతెగి భారీ నష్టం సంభవించింది. తరువాత ప్లాన్ మార్చి సిసి కట్టడంతో నిర్మించారు. అయినా ఇప్పటివరకు దీనికి పంట కాలువలు లేకపోవడం తైబందీగా రెవెన్యూ పరిధిలోకి చేర్చకపోవడంతో నీటిపారుదల శాఖ పూర్తిగా బాధ్యత రాహిత్యంతో వ్యవహరిస్తోంది. ఒక సిస్టం ప్రకారం నీటి వినియోగం లేకుండా పోయింది. షట్టర్ రాడ్‌లు వంగిపోయాయి. తలుపులకు వాడిన రేకు తుప్పుబట్టి తూట్లు బడి నీరు లీకేజీల రూపంలో బయటకు వెళ్ళిపోతోంది. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు కళ్ళు తెరిచి చూసి ప్రాజెక్టు పరిస్థితిని అంచనా వేసి మరమ్మ త్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు కింద అంత గిరిజన రైతులే ఎక్కువ శాతం వరి మరియు ఇతర పంటలను సాగు చేసుకుంటునానరు.



నీరు ఇలా వస్తది అలా అవుతది లీకేజీల వల్ల చాలా నీరు వృధాగా పోతుంది. ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం శ్రద్ధ పట్టి లీకేజీలను అరికట్టినట్టయితే ప్రాజెక్టు నిర్మించిన లక్ష్యం నెరవేరుతుంది. ఈ ప్రాజెక్టుపై సరైన బాధ్యత లేకపోవడం వల్ల ముందున్న పొలాలు పండుతున్నాయి. అయకట్టు చివరిలో ఉన్న పొలాలు ఎండుతున్నాయి. ఇలాంటి పరిస్థితులు ముందు ముందు రాకుండా ప్రాజెక్టు నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలి.

# డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపితే వాహనం స్వాధీనం : సీపీ

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన 1904 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ కమబద్ధీకరణకై తీసుకుంటున్న చర్యలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా గత జనవరి మాసం నుండి కమీషనరేట్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనాలు వాహనదారులపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలన్నారు. లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన శ్రీ నాగులమ్మవారి మహాజాతర

### జనం నుండి వనంలోకి తిరిగి ప్రవేశించిన అమ్మవార్లు

### ప్రజలందరని చల్లగా చూడాలని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన వడ్డెలు, పూజారులు





**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండలం వాగ్గొడుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా జరిగిన శ్రీ నాగులమ్మ మహాజాతర శ్రీ నాగులమ్మ, సడాలమ్మ అమవార్ల వన ప్రవేశంతో ముగిసింది. పూజారులు, వడ్డెలు ఉదయం తొమ్మిది గంటల నుండి మూడు గంటల వరకు శ్రీనాగులమ్మ అమ్మవారికి, సడాలమ్మ అమ్మవారికి రహస్య పూజలు జరిపి, శ్రీ నాగులమ్మ అమ్మవారిని గండొర్రె గుట్టకు ప్రధాన పూజారులు బాడిశ రామకృష్ణ స్వామి, నాగ రమేష్‌లు డోలు వాయిద్యాల నడుమ సాగనంపగా, సడలమ్మ అమ్మవారిని పూజారలు, వడ్డెలు పూజలు జరిపి యెర్రట్టల గుట్టకు సాగనంపారు. వడ్డెలు, పూజారులు పంటలు బాగా పండాలని, ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు కలగకుండా, ప్రజలు ఎలాంటి మహమ్మారి వ్యాధుల భారిన పడకుండా అందరికీ మంచి జరగాలని వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.



### శ్రీ నాగులమ్మ అమ్మవారికి ప్రముఖులు పూజలు

జాతర చివరి రోజు అమ్మవారి దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులతోపాటు రాజుపేట గ్రామానికి చెందిన పురా ప్రముఖులు యడ్లపల్లి నరసింహారావు, తుమ్మల ముఖర్జీ, క్రరీ శ్రీను, రాఘవరెడ్డి, క్రరీ శ్యాంబాబు, మలికంటి శంకర్, గంగర్ల రాజారత్నం, వసంత రెడ్డి, నిమ్మగడ్ల ప్రవీణ్, బండ్ల మధుబాబు, వెంకట రమేష్‌తో పాటు గిరిజన సంఘాల నాయకులు, టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణప్రసాద్, ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంకిడి బుచ్చయ్య, ములుగు జిల్లా టిడబ్ల్యూటియు ప్రధాన కార్యదర్శి జబ్బా రవి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కొమరం నర్సయ్య, మంగపేట మండలం టిడబ్ల్యూటియు మండల అధ్యక్షుడు కొమరం మాధవరావు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

### జాతర విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

ఐదు రోజులపాటు జరిగిన నాగులమ్మ మహాజాతరకు సహకరించిన కుల పెద్దలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పోలీస్ శాఖ వారికి, గ్రామపంచాయతీ సిబ్బందికి, పాత్రికేయులకు, ఎలక్ట్రానిక్ మీడియా, శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ సభ్యులకు, జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి శ్రీ నాగులమ్మ జాతర ఆలయ కమిటీ పూజారులు, వడ్డెలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారులు, వడ్డెలు మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కుర్సం నరేష్, కారం రాజేష్, బాడిశ నవీన్, చౌలం భవాని, కొర్స శ్రీకాంత్, ముయబోయిన శివ, కారం రమాదేవి, సోడి శివనాగేశ్వరి, మడకం సుప్రజ, కుల పెద్దలు, కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వరరావు, శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, గట్టిపల్లి అర్జున్, కొమరం రవి, కనుకుంట్లన నాగరాజు, చిట్యాల శేఖర్ పాల్గొన్నారు.

# నేషనల్ స్కాలర్‌షిప్‌కు ఉప్పరపల్లి విద్యార్థులు




**చెన్నారావుపేట, మార్చి 11, ప్రభాతవార్త**
మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్ స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం ఫ్లోరెన్స్ స్కాలర్‌షిప్ ఇన్‌చార్జి పాఠశాల ఉపాధ్యాయులు పిన్నింటి బాలాజీ రావులు తెలిపారు. ఇటీవలే నేషనల్ నీట్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు పాఠశాల విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఇందులో కల్లెపు సాత్విక్, వెలిదే ఆకాష్ అనే ఇరువురు విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపిక కాగా విద్యార్థులకు కేంద్రం ప్రభుత్వం ద్వారా రూపాయలు వెయ్యి చొప్పున నాలుగు సంవత్సరాల పాటు వారి యొక్క వ్యక్తిగత ఖాతాల్లో జమ అవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న తమ పాఠశాల విద్యార్థులు ఇలా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం ఎంతో గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన వసతులు నాణ్యమైన విద్య అందుబాటులో ఉన్నాయన్నారు. ఇలాంటి వాటిని పేద విద్యార్థులు వినియోగించుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. అభినందించిన వారిలో ఉపాధ్యాయులు ఉమారాణి, రమణారావు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, ఉదయ్‌కుమార్, మాధవి, మమత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా సెషన్స్ న్యాయమూర్తి నారాయణ బాబు

### జూనియర్ సివిల్ జడ్జ్ రామచంద్ర రావు






**మల్హార్‌రావు, మార్చి 11, ప్రభాతవార్త**
విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఉన్నత లక్ష్యంతో చదువులో రాణించాలని జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి నారాయణ బాబు, జూనియర్ సివిల్ జడ్జ్ రామచంద్ర రావు అన్నారు. శనివారం మండలంలోని దుబ్బపేట గ్రామ పరిధిలో ఉన్న కస్తూరిభా గాంధీ వసతి గృహంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హజరయిన న్యాయ మూర్తులు మాట్లాడుతూ..విద్యార్థులకు చదువుకునే సమయంలోనే ప్రాథమిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యా హక్కు చట్టం, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర చట్టాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, నోట్ బుక్‌లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూర్ ఎస్‌ఐ వడ్లకొండ నరేష్, మహాముత్తారం ఎస్‌ఐ దాసరి సుధాకర్, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.